

కలెక్టరేట్ వద్ద నిర్వహించిన స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యమై పారిశుద్ధ్య కార్మికులను అభినందించి, వారితో బృంద చిత్రం దిగిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



రాష్ట్ర ఖజానాకు అసలైన పవర్ హౌస్.. ! భీమిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద జనసందోహం చూస్తుంటే... విశాఖ రియల్ ఎస్టేట్ రేంజ్ ఏంటో అర్థమవుతోంది!







విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త

## జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వక కలిసిన వీసీఎస్సీ ప్రతినిధులు

**విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త**



శాఖపట్నం నగర భద్రతా మండలి (వీసీఎస్సీ) సంయుక్త కార్యదర్శి పవన్ కార్తీక్, అసోసియేట్ డైరెక్టర్ సీమా సిక్రి శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంద్ర ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సైబర్ భద్రత, రహదారి భద్రత, మాదకద్రవ్యాల నిరోధక అవగాహన, మహిళా అండ్ శిశు భద్రత రంగాలలో విశాఖపట్నం నగర భద్రతా మండలి చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ కి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో అవగాహన సదస్సులు నిర్వహించడానికి ఆయన మద్దతు కోరినట్లు (వీసీఎస్సీ ) సంయుక్త కార్యదర్శి పవన్ కార్తీక్, అసోసియేట్ డైరెక్టర్ సీమా సిక్రి వివరించారు. వీసీఎస్సీ చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించి, పూర్తి మద్దతు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలకు చేరువయ్యేందుకు జిల్లా విద్యాధికారి తో సమన్వయం చేసుకోవాలని ఆయన తమకు సూచించారని తెలిపారు. అంతేకాకుండా, వృద్ధులను అధిక ప్రమాదం ఉన్న సమూహంగా గుర్తించి, వారి కోసం సైబర్ భద్రతపై అవగాహన సదస్సులు ప్రారంభించేందుకు దివ్యాంగుల సంక్షేమ సహాయ సంచాలకునితో ఆయన మమ్మల్ని అనుసంధానించారు. కలెక్టర్ విలువైన సూచనలు కూడా అందించారు, వాటిపై మేము చురుకుగా పనిచేయబోతున్నామని వాళ్ళు తెలిపారు.



విశాఖపట్నం నూతన డి.ఆర్.ఓ.గా నియమితులైన క్రమంలో శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన విశ్వేశ్వర నాయుడు

## ఘనంగా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

**విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త**







వైయస్సార్ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పెదగంట్యాడ జంక్షన్‌లో ట్రేడ్ యూనియన్ గాజువాక అధ్యక్షులు పెట్లా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు గారు, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి గారు, మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి గారు జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్టియుసి జోనల్ అధ్యక్షులు పివి సురేష్, వైఎస్ఆర్టియుసి జిల్లా అధ్యక్షులు రాయపురెడ్డి అనిల్, నక్క వెంకటరమణ, పల్లా చిన్నతల్లి, ధర్మాల శ్రీను, పల్లా సురేష్, బోగాది సన్యాసిరావు, గొందేసి శ్రీనివాస రెడ్డి, బొడ్డ గోవింద్, జీలకర్ర నాగేంద్ర, అండిబోయిన అప్పారావు, ఎల్లిపోగుల వరలక్ష్మి, శకునాల చంద్రశేఖర్, నంబాల రాము, బోరా శశిభూషణ్, చిత్రాడ వెంకటరమణ, ఉంగరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### సింహాచలం చందనోత్సవ ఏర్పాట్లపై
## దేవాదాయ శాఖ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

- ఏప్రిల్ 20న శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి నిజరూప దర్శనం
- భక్తులకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం
- ఈఓ, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్యూలైన్ల పరిశీలన

**సింహాచలం, ప్రభాతవార్త**



సింహాచల క్షేత్రంలో వచ్చే నెల ఏప్రిల్ 20న అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి వారి చందనోత్సవం (నిజరూప దర్శనం) వేడుకలకు సంబంధించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఆయన ఆలయ కార్యనిర్వహణ అధికారి జె. వెంకటరావు మరియు దేవస్థాన ఇంజనీరింగ్ అధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా నుండి ప్రారంభమయ్యే ఉచిత దర్శనం, ..300, 1000 క్యూలైన్ల ప్రవేశ మార్గాలు ఒకదానికొకటి ఇబ్బంది కలగకుండా, దూర దూరంగా ఉండేలా క్యూలైన్ల ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. భక్తుల అవగాహన కోసం ..1500, ..1000, ఉచిత ..300 టికెట్ల క్యూలైన్ల వద్ద స్పష్టమైన దిశానిర్దేశం చేసే సైనేజ్ బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. సామాన్య భక్తుల కోసం రెండు ప్రత్యేక ఉచిత దర్శన మార్గాలను సిద్ధం చేస్తున్నట్లు ఈఓ వివరించారు. క్యూలైన్ల వెంబడి తాగునీరు, తాత్కాలిక వాష్‌రూమ్స్, ఎమర్జెన్సీ గేట్లు మరియు హోల్డింగ్ ఏరియాల ఏర్పాటుపై కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కొండపైన బస్ కాంప్లెక్స్ వద్ద భక్తుల రద్దీని నియంత్రించేందుకు పటిష్టమైన బారికేడ్లను నిర్మించాలని స్పష్టం చేశారు. ఏర్పాట్ల పర్యవేక్షణ అనంతరం కమిషనర్ కె. రామచంద్ర మోహన్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఈఓ జె. వెంకటరావు ఆయనకు సాదర స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు కమిషనర్‌కు ఆశీర్వచనం అందజేయగా, ఈఓ స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాంబాబు, రామకృష్ణ చలమలచెట్టి, వెంకటరమణ, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు, దేవస్థాన పాలనా సిబ్బంది మరియు ఇతర సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.



## విశాఖలో రియల్ భూం!

- భీమిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జనసందోహం
- రిజిస్ట్రేషన్ల కోసం పోటెత్తిన ప్రజలు
- రాష్ట్ర ఖజానాకు అసలైన పవర్ హౌస్ విశాఖ జిల్లా
- ఐటీ సంస్థల ఏర్పాటుతో ఇక రియల్ జోరు

8..లో

# ప్రజా సమస్యలను సానుకూల రీతిలో పరిష్కరించండి

**- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులకు ఛైరపర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆదేశాలు**

**విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త**




ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, నిర్ణీత సమయంలో నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపించి ప్రజలకు భరోసా కల్పించాలని జిల్లా పరిషత్ ఛైరపర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. అన్నివర్గాల వారికి ప్రభుత్వ సేవలను పారదర్శక రీతిలో అందేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో మౌలిక వసతులను మరింత విస్తరించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. శనివారం విశాఖపట్టణం జడ్పీ మీటింగు హాలులో ఆమె అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, విశాఖపట్టణం, అల్లూరి, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, దినేష్ కుమార్, విజయ కృష్ణన్ హాజరయ్యారు. సమావేశంలో భాగంగా జడ్పీ సీఈవో నారాయణ మూర్తి అజెండా అంశాలను వివరించారు. గతంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను సభ ముందు ఉంచారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ వివిధ ప్రజా సమస్యలపై మాట్లాడారు. వేసవి రీత్యా ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేయాలని, వైద్య సేవలను మరింత విస్తరించాలని, వైద్యులను, సిబ్బందిని తగినంత మందిని అందుబాటులో ఉంచాలని, విద్యుత్ కోత సమస్యలు లేకుండా చూడాలని విన్నవించారు. వీటిపై ఆయా విభాగాల అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఛైర్పర్సన్ సుభద్ర పలు అంశాలపై

మిగతా 8..లో

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

**- మెట్రోపాలిటన్ కమిషనర్ వి తేజ్ భరత్**



**విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త**

ఇటీవల వియంఆర్‌డిఎ ప్రవేశపెట్టిన స్మార్ట్ టాపల్ మేనేజ్మెంట్ సిస్టమ్, వియంఆర్‌డిఎ లీగల్ కేస్ మేనేజ్మెంట్ లపై ఉద్యోగులకు మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ వి తేజ్ భరత్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యశాలలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, వచ్చిన ప్రతీ అర్జీ సాధ్యమైనంత వేగవంతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, మొదటి సారి వచ్చినప్పుడే వాటిని పరిష్కరిస్తే అర్జీలు మళ్ళీమళ్ళీ రావని అందుకోసం ప్రతిఒక్కరు నిబద్ధతతో పనిచేయా లని తద్వారా ప్రజాక్షేత్రంలో వియంఆర్‌డిఎ కి మంచి పేరు వచ్చేలా కృషిచేయాలని సూచిం చారు. చట్టానికి, ప్రభుత్వ పరిమితులకులో బడి ప్రతి ఒక్కఅర్జీ తప్పనిసరిగా క్లియర్ చేయా లని దీనికి విభాగాధిపతులు బాధ్యత వహించా లన్నారు. పరిష్కారానికి సాధ్య పడని ఆర్జీలకు సంబంధించి అర్జిదారునకు వివరణాత్మకమైన ప్రత్యుత్తరం ఇవ్వాలని, అటువంటి వాటిపై కాలా తీతం

మిగతా 8..లో

### విశాఖపట్నం నుండి ఢిల్లీకి బయలుదేరిన ఇండిగో విమానంలో
## సాంకేతిక లోపం

**- ఢిల్లీలో సురక్షితంగా ల్యాండింగ్**

**విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త**



విశాఖపట్నం నుండి దేశ రాజధాని ఢిల్లీకి బయలుదేరిన ఇండిగో విమానంలో ఒక్కసారిగా సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. విమానం గాలిలో ఉండగానే ఇంజిన్ నుండి అవాంఛనీయ శబ్దాలు రావడాన్ని పైలట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన పైలట్లు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐబి) సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో విమానాశ్రయంలో ఒక్కసారిగా హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ప్రోటోకాల్: రన్‌వే 28 కేటాయింపు ఇంజిన్ వైఫల్యం సంభవించే అవకాశం ఉందని తెలియడంతో, విమానాశ్రయ అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. అత్యవసర ల్యాండింగ్ కోసం రన్‌వే నంబర్ 28ను కేటాయించి, ఇతర విమానాల రాకపోకలను నిలిపివేశారు. రన్‌వేపై అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. ఉదయం సరిగ్గా 10:54 గంటలకు విమానం సురక్షితంగా రన్‌వేపై ల్యాండ్ అయింది. పైలట్ల చాకచక్యంతో సురక్షితంగా ప్రయాణికులు ఇంజిన్‌లో సమస్య తలెత్తినప్పటికీ, పైలట్లు ఎంతో ధైర్యంగా, చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని నియంత్రించారు. అత్యవసర ప్రోటోకాల్‌లను పాటిస్తూ విమానాన్ని ల్యాండ్ చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అవ్వడంతో అటు అధికారులు, ఇటు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం సాంకేతిక సిబ్బంది విమానంలోని లోపాలను పరిశీలిస్తున్నారు. ఈ సమయంలో ఈ విమానంలో మొత్తం 161 మంది ప్రయాణికులు ఉన్నారు. సురక్షిత ల్యాండింగ్ అనంతరం, వారందరినీ ఎలాంటి ఆటంకం లేకుండా విమానం నుండి బయటకు తరలించారు. ప్రాథమిక తనిఖీల తర్వాత, ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు పంపించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో సాంకేతిక లోపం కారణంగానే పైలెట్లు అత్యవసర కాల్ చేశారు. ఇండిగో సాంకేతిక బృందం ప్రస్తుతం విమానాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. లోపం ఎంత తీవ్రమైనదో, తలెత్తడానికి గల కారణాలను గుర్తించడానికి సమగ్ర విచారణ జరుగుతోంది. దేశీయ కమర్షియల్ విమానాల్లో 50 శాతం వరకు సాంకేతిక సమస్యలు ఉన్నాయని పార్లమెంటరీ ప్యానెల్ ఇదివరకే వెల్లడించింది.

### కన్నుల పండువగా
# మరిడి మహాలక్ష్మీ అమ్మవారి సంబరాలు

*- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అయ్యన్న కుటుంబం..*
*- భక్తులకు అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్*

**నర్సీపట్నం, ప్రభాతవార్త**





నర్సీపట్నం సకల జనుల ఆరాధ్య దైవం మరిడి మహాలక్ష్మీ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి సతీమణి పద్మావతి గారు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారు, కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఆభరణాలు అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ నర్సీపట్నం వాసులందరికీ ఇదొక సొంత పండుగ అని, యువత ఈ సంబరాల్లో చురుకుగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. జాతరలో భారీ క్రాకర్స్ షోతో పాటు గోపురానికి కూల్ ఫైర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకోవాలని, భద్రతా విధుల్లో ఉన్న పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధులు క్యూలైన్లలో ఇబ్బంది పడకుండా సహాయకులను వెంట తెచ్చుకోవాలని, భక్తుల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ సౌకర్యాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఇదే ప్రాంతంలో సృష్టి క్షేత్రాన్ని అభివృద్ధి చేసి పార్వతీ పరమేశ్వరుల విగ్రహాన్ని నిర్మిస్తున్నామని, దీనివల్ల పర్యాటకం పెరిగి స్థానిక చిరు వ్యాపారులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. గ్రేడ్1 మున్సిపాలిటీగా మారిన నర్సీపట్నాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, ఈ జాతరను ప్రజలంతా సమన్వయంతో విజయవంతం చేయాలని విజయ్ పిలుపునిచ్చారు.

### మిల్లీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో
# 15 మంది విద్యార్థులకు ఉద్యోగాలు




**విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త**

మిల్లీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, ఇన్ఫినిటీ కనెక్ట్స్ మీడియాతో కలిసి శనివారం నిర్వహించిన క్యాంపస్ నియామక కార్యక్రమంలో మొత్తం 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సెంటర్ మేనేజర్ అలిస్టేర్ రోసారియో మాట్లాడుతూ, ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌లో డిజిటల్ నైపుణ్యాల ప్రాముఖ్యత రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు. భారత్‌లో వేగంగా పెరుగుతున్న డిజిటలైజేషన్ మరియు వ్యాపారాలు ఆన్‌లైన్ వైపు మళ్లడం వల్ల సోషల్ మీడియా మరియు డిజిటల్ మార్కెటింగ్ రంగాల్లో ప్రత్యేక నైపుణ్యాలపై గత ఏడాదిలో 10-15 వరకు డిమాండ్ పెరిగిందని, ఇది విద్యార్థులకు మంచి కెరీర్ అవకాశంగా మారిందని చెప్పారు. ఈ డ్రైవ్‌లో వీడియో ఎడిటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్ డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాలు కలిగిన సుమారు 45 మంది అభ్యర్థులు వీడియో

మిగతా 8..లో

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు



శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం
సింహాచలం, విశాఖపట్నం జిల్లా

ఆహ్వానము

శ్రీ స్వామి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవములు మరియు చందనోత్సవము

తేది. 29. 03. 2026 ఆదివారం
సాయంత్రం గం.6.30 ని.లకు శ్రీస్వామి వారి ఎదుర్కోలు ఉత్సవము
రాత్రి గం.08.30 ని.లకు శ్రీస్వామి వారి రథోత్సవము
రాత్రి గం.10.30 ని.లకు శ్రీస్వామి వారి కళ్యాణము

తేది. 20.04.2026 సోమవారం శ్రీస్వామి వారి చందనోత్సవం

కావున భక్తులు అందరు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించి, తరించ ప్రార్థన
శ్రీ సింహాద్రినాథ నిత్య అన్నప్రసాద పథకమునకు విరాళములు సమర్పించండి.
శ్రీ స్వామి వారి ఆశీస్సులతో స్వామిని దర్శించి, తరించండి.

Email :-endow-eosvins@gov.in
Visit website : www.aptemples.ap.gov.in వెబ్సైట్ మరియు మన మిత్ర మొబైల్
whatsApp no. +919552300009

శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు
అనువంశిక ధర్మకర్త,
సింహాచలం దేవస్థానం.

జె.వెంకటరావు
కార్యనిర్వహణాధికారి
సింహాచలం దేవస్థానం

ong-9_ong-9.qxd 3/29/2026 12:21 AM Page 1



## 13వ వార్డులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

**ఆరిలోవ, మార్చి 28, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు మాజీ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, జనసేన వార్డు అధ్యక్షులు నీలి పైడిరాజు, స్థానిక నాయకులు, స్కూల్ పిల్లలతో కలిసి స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీరో వేస్ట్ అంటే పర్యావరణానికి హాని కలిగించే చెత్తను తగ్గించి, వస్తువులను తిరిగి ఉపయోగించడం మరియు రీసైక్లింగ్ చేయడం ద్వారా భూమికి, నీటికి ఎటువంటి వ్యర్థాలను పంపకుండా బాధ్యతాయుతంగా జీవించే విధానమని, ఇది నిరంతర ప్రక్రియ, దీని ప్రధాన ఉద్దేశం వ్యర్థాల నివారణ మరియు వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడమనీ తెలిపారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన వార్డు, ఆరోగ్యమైన సమాజం సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ పీతల వెంకటేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపల్ దేవుడు బాబు,సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, పైడిరాజు, శానిటేషన్ సూపర్వైజర్లు, ఆర్‌పీలు, స్థానిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

**విశాఖపట్నం మార్చి 28 ప్రభాతవార్త**



అర్కేబీచ్ సమీపాన శ్రీరామనవమి సందర్భంగా శ్రీ రుక్మిణి సమేత పాండు రంగ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామ కళ్యాణోత్స వాన్ని ఆలయ అర్చకులు శ్రీ రామ శర్మ సాంప్రదాయ రీతిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ సాయి కళానికేతన్ విద్యార్థులచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రద ర్శన అందర్నీ అలరించింది . అనంతరం ఆలయ ఈవో ఎ దేవుళ్ళు ఆలయ చైర్మన్ పద్మనాభం దేవస్థానం ట్రస్టీలు పై ఆధ్యాత్మిక ఉత్సవానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ మరియు కూచిపూడి నృత్య కళాకారిణి ఎం పద్మరాగిణి లను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి జాతరకు ఏర్పాట్లు పూర్తి

**విశాఖపట్నం మార్చి 28, ప్రభాతవార్త**



పెదవాల్తేరులోని శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డి తెలిపారు.శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన శ్రీ అమ్మవారి తొలేళ్ళ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని 31న అనుపు ఉత్సవం, ఏప్రిల్ 7న మారువారం పండుగ, 11 మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు సోమవారం రాత్రి పెదవాల్తైరు గ్రామంలో మద్ది వారి పెద్దింట వద్ద మరియు శ్రీ అమ్మవారి చదును పట్టు వద్ద తోలేళ్ళ ఉత్సవం జరుగుతుందని మంగళవారం అనుపు ఉత్సవం జాలర్ల సేవతో సాయంత్రం 6 గంటల నుండి మద్ది వారి పెద్దింటి నుండి చదునుపట్టు మీదుగా 14 గ్రామాల పెద్దల సమక్షంలో అమ్మవారు దేవాలయమునకు వేంచేస్తారని పేర్కొన్నారు.సోమవారం తొలి పూజ రాత్రి పది గంటల నుండి మొదలవుతుందని 2000 రూపాయలు చెల్లించిన భక్తుల్లో ఇద్దరిని మాత్రమే పూజకు అనుమతి ఇస్తామని పూజలో పాల్గొన్న భక్తులు విధిగా టికెట్లు తీసుకోవాలని పేర్కొన్నారు. శ్రీ అమ్మవారు ఉత్సవాలకు సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని సుమారు 70000 మందికిపైగా భక్తులు ఉత్సవంలో పాల్గొంటారని వెల్లడించారు.గత ఏడాది అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా 30 లక్షల రూపాయలు ఖర్చు జరగ్గా 46లక్షలు రూపాయలు ఆదాయం సమకూరిందని ఏడాది 50 లక్షల రూపాయలు వరకు ఆదాయం రాగలదని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం 500 రూపాయల క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. శ్రీ అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకోవాలని ఎగ్జిక్యూటిట్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మద్ది శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు చిన్ని పిల్లి ఆనందరెడ్డి,వాడమొదల శ్రీనివాస్, పల్లా శాంతి, కంబాల వరలక్ష్మి, గుడివాడ పద్మ,సత్య కౌశల్య రాణి, పెడింట్ల అనిల్ కుమార్,పసగడుగుల వాసు ఏనుగుతల మంగరాజు,వాసుపల్లి పూర్ణ,ఎక్స్ ఆఫీషియో సభ్యులు, అర్చకులు సుదర్శనం సత్య శ్రీనివాస్, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు .శ్రీ కరక చెట్టు పోలమాంబ జాతరకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈఓ రాజగోపాల్ రెడ్డి తెలియజేసారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

## మోడేకుర్తి సత్యనారాయణ దంపతులకు సీపీ సత్కారం

**గాజువాక,మార్చి 28,ప్రభాతవార్త**



వివిధ ఆధ్యాత్మిక ఉత్సవాల్లో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా భక్తులకు స్వచ్ఛందంగా సేవలందిస్తున్న గాజువాకకు చెందిన ప్రముఖ కవి, రచయిత, రేడియో టీవీ కళాకారుడు మోడేకుర్తి వీరవెంకట సత్యనారాయణను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చి ఘనంగా సత్కరించారు. శనివారం నగరంలోని పోలీస్ బ్యారక్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సత్యనారాయణతో పాటు ఆయన భార్య, ఉపాధ్యాయిని అరుణను కూడా సీపీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గత 28 ఏళ్లుగా అప్పికొండ క్షేత్రంలో, అలాగే సింహాచలం, కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయాల్లో ఉత్సవాల సమయంలో సత్యనారాయణ అందిస్తున్న అనౌన్సర్ సేవలను కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీపీలు మణికంత చందోలు, మేరీ ప్రశాంతి, లతా మాధురి, ఏడీసీపీలు రాజ్ కమల్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షపాతి జగన్మోహన్ రెడ్డి

**- వైఎస్సార్ టీయూసీ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ మంత్రి బాలరాజు**

**గాజువాక,మార్చి 28,ప్రభాతవార్త**



కార్మిక సంక్షేమమే ధ్యేయంగా గత వైకాపా ప్రభుత్వం పనిచేసిందని మాజీ మంత్రి బాలరాజు అన్నారు. శనివారం పెదగంట్యాడ జంక్షన్‌లో గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడు పిట్టా రెడ్డి ఆధ్వర్యంలో 16వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు జెండా ఆవిష్కరణ చేసి, నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ హయాంలో కార్మికుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి అసెంబ్లీలో తీర్మానం చేశారని గుర్తుచేశారు. గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగిస్తోందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పీవీ సురేష్, పల్లా చిన్నతల్లి, ఎల్లపోగుల వరలక్ష్మి, నక్క వెంకటరమణ, సంపంగి ఈశ్వర్ రావు, గోందేశీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాలరాజుతో దేవన్‌రెడ్డి మర్యాదపూర్వక భేటీ

**గాజువాక,మార్చి 28,ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ పరిశీలకులుగా నూతనంగా నియమితులైన మాజీ మంత్రి పసుపులేటి బాలరాజును నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శనివారం గాజువాకలో జరిగిన ఈ భేటీలో బాలరాజుకు దేవన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో వైసీపీ 87వ వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద్, పార్టీ నాయకులు చిత్రాడ వెంకటరమణ, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పరిశీలకులుగా బాలరాజు నియామకం పట్ల స్థానిక శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## ట్రాఫిక్ ఉల్లంఘనలపై కొరడా

*- 2,461 ఈచలాన్లు - విశాఖలో హెల్మెట్ లేకుండా, మద్యం మత్తులో, వేగంగా నడిపిన వారిపై కఠిన చర్యలు*

**(విశాఖక్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖ నగరంలో ట్రాఫిక్ నియమాలు పాటించకుండా వాహనాలు నడుపుతున్న వారిపై విశాఖ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ట్రాఫిక్ వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించి మొత్తం 2,461 ఈచలాన్లు విధించారు.మోటారు వాహనాల చట్టం ప్రకారం నిర్వహించిన తనిఖీల్లో హెల్మెట్ ధరించని 1,285 మందిపై, పిలియన్ రైడర్ హెల్మెట్ లేకుండా ప్రయాణించిన 227 మందిపై, త్రిబుల్ రైడింగ్ చేసిన 79 మందిపై కేసులు నమోదు చేశారు. అలాగే ఓవర్ స్పీడ్‌తో వెళ్లిన 210 వాహనాలపై, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసిన 22 మందిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన 9 మందిపై చర్యలు తీసుకున్నారు.మైనర్ డ్రైవింగ్ చేసిన ఒక కేసు, మద్యం సేవించి వాహనం నడిపిన 42 కేసులు, రాంగ్ పార్కింగ్‌పై 155 కేసులు, టోయింగ్ చేసిన 35 వాహనాలపై కేసులు, ఇతర మోటారు వాహన చట్ట ఉల్లంఘనల కింద 473 కేసులు నమోదు చేశారు.ఈ తనిఖీల్లో 46 వాహనాలను సీజ్ చేశారు. నగరంలోని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ లేకుండా వచ్చిన 157 మంది వాహనదారులకు పెట్రోల్ సర ఫరా నిరాకరించగా, అక్కడే 112 కేసులు నమోదు చేశారు.నగరంలో బైక్ రేసింగ్, రాష్ డ్రైవింగ్, మార్పులు చేసిన సైలెన్సర్లు వినియోగించడం వంటి ఉల్లంఘనలపై కూడా ప్రత్యేక నిఘా కొనసాగుతోం దని, నియమాలు పాటించని వారిపై ఇకముందు మరింత కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏడిసిపి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు .వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం మత్తులో వాహనం నడపకపోవడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించకపోవడం, వేగ పరిమితులు పాటించడం ద్వారా పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మెడీకవర్‌లో మెదడు వ్యాధితో బాధపడుతున్న శిశువుకు విజయవంతమైన చికిత్స

**ఆరిలోవ, మార్చి 28, ప్రభాతవార్త**



విశాఖ మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ ఆసుపత్రిలో 11 నెలల చిన్నారిలో గుర్తించిన అత్యంత అరుదైన, ప్రాణాపాయమైన మెదడు వ్యాధి కు విజయవంతంగా చికిత్స చేసినట్లు మెడికవర్ వైద్యులు తెలిపారు. ఈ వ్యాధి చాలా అరుదుగా కనిపించడమే కాకుండా, ఎక్కువ సందర్భాల్లో తీవ్రంగా మెదడుకు నష్టం చేయడమే కాకుండా ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉంటుందని మెడికవర్ వైద్యులు డా. సాయి సునీల్ కిషోర్ తెలిపారు. జ్వరం,వరుసగా వచ్చే ఫిట్స్ కారణంగా చిన్నారిని ఆసుపత్రికి తీసుకువచ్చారన్నారు.ఫిట్స్ ఎక్కువసేపు కొనసాగడం, స్పందన తగ్గిపోవడంతో పరిస్థితి అత్యంత కీలకంగా మారిందని దీనితో వెంటనే పిల్లల ఐసీయూలో చేర్చి అత్యవసర చికిత్స అందించామన్నారు.శ్వాసలో ఇబ్బంది పెరగడంతో కొంతకాలం వెంటిలేటర్‌పై ఉంచామని, ఎం ఆర్ ఐ స్కాన్‌లో మెదడులోని ముఖ్య ప్రాంతాల్లో తీవ్రమైన వాపు, దెబ్బతినడం గుర్తించబడిందన్నారు. డా. సాయి సునీల్ కిషోర్ నేతృత్వంలో డా. విజయ్ కృష్ణ, డా. మంజు వాణి కలిసి చిన్నారికి యాంటీవైరల్ మందులు, ఫిట్స్ నియంత్రణ ఔషధాలు, హైడోస్ స్టెరాయిడ్లు మరియు ఐవిఐజీ చికిత్స అందించామన్నారు. చికిత్సకు మంచి స్పందన చూపిన చిన్నారి క్రమంగా కోలుకుని పిలిస్తే స్పందించడం,శబ్దాలను గుర్తించడం ప్రారంభించిందని,అనంతరం వెంటిలేటర్‌ను తొలగించినట్లు తెలిపారు. ప్రస్తుతం స్థిరమైన ఆరోగ్యంతో చిన్నారిని డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించారు.సమయానికి గుర్తింపు, అత్యాధునిక చికిత్సలు మరియు వైద్య బృందం నిరంతర పర్యవేక్షణ వల్ల ఈ క్లిష్ట పరిస్థితిలో విజయవంతమైన ఫలితం సాధ్యమైందని వైద్యులు తెలిపారు. దీనితో చిన్నారి తల్లిదండ్రులు మెడికవర్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రైమ్ నియంత్రణపై కఠిన ఆదేశాలు

**- పెండింగ్ కేసులు వెంటనే పూర్తి చేయాలి**

**- క్రైమ్ రివ్యూ సమావేశంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

**- రౌడీషీటర్లు, గంజాయి, సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా**

**(విశాఖక్రైమ్, ప్రభాతవార్త)**



నగరంలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అప్రమత్తంగా పనిచేయాలని నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్., పోలీసు అధికారులకు ఆదేశించారు. శనివారం నగర కాన్ఫరెన్స్ హాల్‌లో ఏడీసీపీలు నుంచి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులతో నిర్వహించిన నెలవారీ సమీక్షా సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ పనితీరును సవివరంగా పరిశీలించారు ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ విభాగాల పనితీరును సమీక్షించిన సీపీ, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్‌గా ఉన్న రౌడీషీటర్లపై నిఘా మరింత బలోపేతం చేయాలని సూచించారు. నగరం గుండా ఎన్‌డీపీఎస్ పదార్థాల రవాణా పూర్తిగా అరికట్టాలని, నమోదు చేసిన కేసుల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, వాటి ఆలస్యానికి కారణాలు తెలుసుకుని పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. కోర్టుల్లో విచారణలో ఉన్న కేసులలో కన్విక్షన్ శాతం పెరిగేలా దర్యాప్తు నాణ్యత మెరుగుపరచాలని సూచించారు.ప్రతి స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిర్మానుష్య ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్, పికెట్లు, అవసరమైతే డికాయ్ టీమ్‌లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, గంజాయి విక్రయాలు ఎక్కడా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ క్రైమ్ కేసులపై మరింత దృష్టి పెట్టాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు పెంచాలని, వీఎంఎస్ (విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్) వినియోగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి నిందితులను వేగంగా గుర్తించాలని సూచించారు.మహిళలపై వేధింపులు, మిస్సింగ్, పోక్సో కేసులలో జాప్యం లేకుండా స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో వ్యవహరించాలని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి పారదర్శకతతో విధులు నిర్వహించాలని, చట్టవ్యతిరేక చర్యలు, అధికార దుర్వినియోగం, అవినీతి నిరూపితమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో డీసీపీలు మణికంత, మేరీ ప్రశాంతి, లతా మాధురి, ఏడీసీపీలు, ఏసీపీలు, స్టేషన్ ఎస్‌హెచ్‌వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జలక్రీడల జిల్లా ఎంపికలు

*- ఏప్రిల్ 2న కయాకింగ్, కానోయింగ్, డ్రాగన్‌బోట్, రోయింగ్‌లో పోటీలు*

*- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారికి ఎన్టీఆర్ జిల్లాలో అవకాశం*

**(విశాఖపట్నం ప్రభాతవార్త)**



జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో కయాకింగ్, కానోయింగ్, డ్రాగన్‌బోట్, రోయింగ్ విభాగాల్లో జిల్లా స్థాయి ఎంపికలు ఏప్రిల్ 2న విశాఖలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి జూన్ గ్యాలియట్ తెలిపారు. సబ్ జూనియర్ అండర్15, జూనియర్ అండర్18 బాలబాలికలకు ఈ పోటీలు నిర్వహించనున్నారు.కయాకింగ్, కానోయింగ్, డ్రాగన్‌బోట్ ఎంపికలు రుషికొండ బీచ్‌లోని సాప్ వాటర్ స్పోర్ట్స్ సెంటర్‌లో, రోయింగ్ ఎంపికలు గంభీరంగెడ్డ రిజర్వాయర్‌లో ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతాయి.జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఏప్రిల్ 11, 12 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతారు.పోటీల్లో పాల్గొనదలిచిన వారు ఎస్ఏపీ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని, ఈ ప్రక్రియను మార్చి 30లోపు పూర్తి చేయాలని అధికారులు సూచించారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని తెలిపారు.మరిన్ని వివరాలకు వాటర్ స్పోర్ట్స్ కోచ్ వి. దాసరావు, రోయింగ్ కోచ్ ఎల్. త్రినాథ్ ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## ఉత్తమ సేవలకు 435 మంది పోలీసులకు రివార్డులు

**- నగర సీపీ శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా మంజూరు ఆర్డర్లు అందజేత**

**- నేర నియంత్రణలో ప్రతిభ కనబరిచిన హోంగార్డుల నుంచి సీఐల వరకు సిబ్బందికి గుర్తింపు**

**(విశాఖక్రైమ్, ప్రభాతవార్త)**





నగర పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 435 మంది సిబ్బందికి నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి రివార్డు మంజూరు ఆర్డర్లు అందజేశారు. శుక్రవారం నిర్వహించిన క్రైమ్ రివ్యూ సమావేశంలో ఉన్నతాధికారుల సమక్షంలో ఈ ఆర్డర్లు పంపిణీ చేశారు. ప్రతి నెలా హోంగార్డు నుంచి సీఐ స్థాయి అధికారుల వరకు విధుల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని గుర్తిస్తూ రివార్డులు అందించడం ద్వారా వారిలో ఉత్సాహం పెంపొందించడం, తోటి సిబ్బందికి ప్రేరణ కల్పించడం లక్ష్యంగా పోలీసు శాఖ ముందుకు సాగుతోందని సీపీ తెలిపారు.నగరం గుండా అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్న పలు కేసుల్లో, చోరీ సొత్తు రికవరీ చేసి నిందితులను అరెస్టు చేసిన ఘటనల్లో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను పట్టుకున్న కేసుల్లో ప్రతిభ చూపిన సిబ్బందికి ఈ రివార్డులు మంజూరు చేశారు. సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తులో విశేషంగా పనిచేసిన సిబ్బందిని కూడా ఈ జాబితాలో చేర్చారు. సిబ్బంది అందరూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించేలా ప్రోత్సహించడం కోసం ఈ గుర్తింపులు అందిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరాన్ని మరింత సురక్షితంగా ఉంచేందుకు సిబ్బంది కృషి కీలకమని, ఇలాంటి ప్రోత్సాహకాలు పోలీసు బలగాల్లో ఉత్తేజాన్ని పెంచుతాయని సీపీ బాగ్చి అభిప్రాయపడ్డారు.

## ఆరుగురు పోలీసు సిబ్బందికి పదోన్నతులు

**- ర్యాంకులు, పోస్టింగ్ ఆర్డర్లు అందజేసిన నగర సీపీ**

**- కుటుంబ సభ్యుల సమక్షంలో సత్కారం**

**(విశాఖక్రైమ్, ప్రభాతవార్త)**







నగర పోలీసు కమిషనరేట్‌కు చెందిన ఆరుగురు పోలీసు సిబ్బందికి పదోన్నతులు మంజూరయ్యాయి. నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి శనివారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వారికి నూతన ర్యాంకులు, పోస్టింగ్ ఆర్డర్లు అందజేశారు.పదోన్నతులు పొందిన వారిలో ఒక హెడ్ కానిస్టేబుల్‌కు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా, ఐదుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతులు లభించాయి.పోలీసు సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్న కమిషనర్, పదోన్నతి పొందిన సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమానికి ఆహ్వానించారు.ఉడా చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన కార్యక్రమంలో ఇతర ఉన్నతాధికారులతో కలిసి సీపీ స్వయంగా పదోన్నతి ర్యాంకులు ధరింపజేసి పోస్టింగ్ ఆర్డర్లు అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా పనిచేసి శాఖ ప్రతిష్ఠను పెంచాలని సీపీ బాగ్చి సూచించినట్లు అధికారులు తెలిపారు.

## ఓల్డ్ కరాసాలో రెండు ఇళ్లపై దాడులు

**- అక్రమ బాణాసంచా స్వాధీనం ఇద్దరు అరెస్ట్..**

**- రూ.85 వేలకుపైగా బాణాసంచా పట్టివేత**

**- ఎయిర్‌పోర్టు పోలీసులు వరుస తనిఖీల్లో కేసులు నమోదు**

**(విశాఖక్రైమ్ ప్రభాతవార్త)**



ఓల్డ్ కరాసా ప్రాంతంలో వేర్వేరు చోట్ల ఎయిర్‌పోర్టు పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ మేరకు అనుమతులు లేకుండా ఇళ్లలో బాణాసంచా నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి మొత్తం రూ.85,814 విలువైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ బి. నాగమణికు అందిన విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం సాయంత్రం రామాలయం వీధిలోని ఓ ఇంటిపై దాడి నిర్వహించగా, అక్కడ ఉన్న తిప్పని తొగుల రెడ్డి (43) పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా అదుపులోకి తీసుకున్నారు. ఇంట్లో తనిఖీ చేయగా రూ.40,464 విలువైన రెండు రకాల బాణాసంచా లభ్యమైంది.వాటిలో 240 షాట్స్ మల్టీకలర్ ఫెస్టివల్ షాట్స్ విలువ రూ.25,808 కాగా, 120 షాట్స్ ఇన్‌క్రెడిబుల్ జాయ్ ఫెస్టివల్ షాట్స్ విలువ రూ.14,656గా గుర్తించారు.అదే రోజు ఎయిర్‌పోర్టు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ చి. ప్రసాద్ సిబ్బందితో కలిసి గాయత్రి ఎన్‌క్లేవ్ సమీపంలోని మరో ఇంటిపై దాడి చేయగా, అక్కడ ఉన్న బోస సత్యనారాయణ (51) ను అదుపులోకి తీసుకున్నారు. అతని ఇంట్లో రూ.45,350 విలువైన ఐదు రకాల బాణాసంచా స్వాధీనం చేసుకున్నారు. దీపావళి అమ్మకాల మిగులు నిల్వ పోలీసుల విచారణలో ఇద్దరు నిందితులు గత ఏడాది పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం సమీపంలోని ఆకువీడు హోల్‌సేల్ దుకాణాల నుంచి దీపావళి అమ్మకాల కోసం బాణాసంచా కొనుగోలు చేసి, అమ్మకాలు పూర్తయ్యాక మిగిలిన సామగ్రిని ఇళ్లలో నిల్వ ఉంచినట్లు అంగీకరించినట్లు తెలిపారు.తగిన భద్రతా చర్యలు లేకుండా, లైసెన్స్ లేకుండా పేలుడు పదార్థాలు నిల్వ ఉంచడం ద్వారా ప్రాణాపాయం కలిగించే పరిస్థితులు సృష్టించినందుకు ఇద్దరిపైనా బీఎన్ఎస్ సెక్షన్ 288తో పాటు పేలుడు పదార్థాల చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పుట్టపర్తి సాహిత్య సేవలు చిరస్మరణీయం

**- విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

**(విశాఖక్రైమ్ ప్రభాతవార్త)**



తెలుగు సాహిత్య జగత్తులో డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు ధ్రువతారగా వెలిగారని నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు. శనివారం నగర పోలీసు సమావేశ మందిరంలో పుట్టపర్తి నారాయణాచార్యుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, "సరస్వతీపుత్ర"గా ప్రసిద్ధి చెందిన పుట్టపర్తి నారాయణాచార్యులు తెలుగు సాహిత్యానికి విశిష్టమైన కీర్తి తీసుకొచ్చిన మహా పండితుడని కొనియాడారు. ఆయన సాహిత్య సేవలను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం మార్చి 28ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందని తెలిపారు.1914 మార్చి 28న అనంతపురం జిల్లా చియ్యేడు గ్రామంలో జన్మించిన పుట్టపర్తి నారాయణాచార్యులు చిన్ననాటి నుంచే భారతం, భాగవతం వంటి గ్రంథాలపై పట్టు సాధించడంతో పాటు సంగీతంలోనూ ప్రావీణ్యం కనబరిచారని వివరించారు. తెలుగు, సంస్కృతం, ఫ్రెంచ్, పర్షియన్, పాలీ, అరబిక్ సహా మొత్తం 14 భాషల్లో పాండిత్యం సంపాదించి అనేక నవలలు, నాటకాలు, కావ్యాలు రచించి సాహిత్య శిఖరంగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన రచించిన "శివతాండవం" కావ్యం తెలుగు సాహిత్యంలో మైలురాయిగా నిలిచిందన్నారు.ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1972లో పద్మశ్రీ పురస్కారం ప్రదానం చేయగా, శ్రీ వేంకటేశ్వర, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు అందజేశాయని సీపీ గుర్తుచేశారు.1990 సెప్టెంబర్ 1న కడపలో కన్నుమూసే చివరి క్షణం వరకు పుస్తకం చదువుతూ నిత్య విద్యార్థిగా జీవించిన మహనీయుడని పేర్కొంటూ, నేటి యువత అటువంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గ్యాస్ బాయ్ మాయాజాలం.. 30 సిలిండర్లతో పరార్!

**గాజువాక, మార్చి 28,ప్రభాతవార్త**

వినియోగదారుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని ఓ గ్యాస్ డెలివరీ బాయ్ చేతివాటం ప్రదర్శించాడు. గ్యాస్ సిలిండర్లు ఇవ్వకుండానే ఓటీపీలు సేకరించి, సుమారు 30 సిలిండర్లతో ఉడాయించిన ఘటన గాజువాక పరిధిలోని చిన్న గంట్యాడలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. చిన్న గంట్యాడలోని మణికంత గ్యాస్ ఏజెన్సీలో అప్పారావు అనే వ్యక్తి డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. వినియోగదారుల మొబైల్ ఫోన్లకు వచ్చిన ఓటీపీలను తెలివిగా సేకరించి, వారికి గ్యాస్ సిలిండర్లు అందజేయకుండానే పక్కదారి పట్టించాడు. సిలిండర్ అందకపోయినా 'డెలివరీ' అయినట్లు మెసేజ్‌లు రావడంతో బాధితులు గత నెల రోజులుగా ఏజెన్సీ చుట్టూ తిరుగుతున్నారు. తొలుత నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏజెన్సీ నిర్వాహకులు, బాధితుల సంఖ్య పెరగడం అప్పారావు 30 సిలిండర్లతో కనిపించకుండా పోవడంతో మోసాన్ని గుర్తించారు. దీనిపై మణికంత గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు. ముందే స్పందించి ఉంటే ఇంత పెద్ద మోసం జరిగేది కాదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య : 39 మంది విద్యార్థుల ఎంపిక

### ఏప్రిల్ 7లోగా ప్రవేశాలు పొందాలి: జిల్లా అదనపు పథక సంచాలకులు డా.స్వామి నాయుడు

పాడేరు,మార్చి28,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఉచిత విద్య (అర్‌టిఇ) కోటా కింద లాటరీ పద్ధతిలో 39 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు జిల్లా సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు డాక్టర్ వి.ఎ. స్వామి నాయుడు తెలిపారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని, ఎంపికైన విద్యార్థులు తమకు కేటాయించిన పాఠశాలల్లో ఏప్రిల్ 7వ తేదీ లోపు చేరాలని సూచించారు. సకాలంలో రిపోర్ట్ చేసి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. గత విద్యా సంవత్సరంలో (2025-26) ఉచిత విద్యా సౌకర్యం పొందిన 61 మంది విద్యార్థుల ఫీజుల నిమిత్తం రూ.6,61,000రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని నేరుగా ఆయా ప్రైవేట్ పాఠశాలల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. విద్యా హక్కు చట్టం ద్వారా నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యమని ఆయన వివరించారు.

## మత్తు రహిత, పర్యావరణ రహిత ఆదర్శ గ్రామంగా తడిగిరి

### జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ

హుకుంపేట,మార్చి 28,ప్రభాతవార్త



జిల్లాలో తడిగిరి గ్రామాన్ని మత్తు పదార్థాల రహిత మరియు పర్యావరణ హిత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ పేర్కొన్నారు. శనివారం మండలంలోని తడిగిరిలో స్వర్ణ గ్రామ, స్వర్ణ అవార్డు జిల్లా నోడల్ అధికారి, డివిల్ పిఓ పిఎస్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆమె పాల్గొని పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నాటి బాల బావి పౌరులు రేపటి మార్గదర్శకులుగా ఎదగాలని చెపుతూ మత్తు పానీయాలకు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని ముందుగా గ్రామస్తులందరితో అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహెబ్ తోకలసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామాన్ని "మత్తు రహిత గ్రామం"గా ప్రకటించేలా గ్రామ సభలో తీర్మానం చేశారు. అదేవిధంగా ప్లాస్టిక్ నిషేధంపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా "సింగిల్ యూస్ ప్లాస్టిక్"ను గ్రామంలో పూర్తిగా నిషేధించాలని చూచించారు. సౌర విద్యుత్ వినియోగంపై విద్యుత్ ఆదా కోసం ప్రతి ప్రభుత్వ కార్యాలయంపై మరియు గ్రామంలోని ఆర్.సి.సి స్లాబ్ ఇళ్లపై సోలార్ పలకలను అమర్చుకోవాలని కోరారు. వీటి ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించాలని సూచించారు. హుకుంపేట గిరిజన బాలికల ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను సందర్శించిన అక్కడ ఉత్పన్నమయ్యే వ్యర్థాలను, చెత్త నిర్వహణ తీరును పరిశీలించారు. పాఠశాలలు, కార్యాలయాలు మరియు గ్రామాలు "జీరో వేస్ట్" లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వినియోగంలో భాగంగా స్కూలలో తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా మార్చుకోని, వాటిని మొక్కలకు వినియోగించుకోవాలన్నారు. పొడి చెత్తను 'స్వచ్ఛ రథం' ద్వారా వస్తువు మార్పిడి పద్ధతిలో విక్రయించుకోవాని తెలిపారు. ప్రమాదకర చెత్తని వీటిని శాస్త్రీయంగా వేరు చేసి పారవేయాలని పిలుపునిచ్చారు.తడిగిరి ఆదర్శ గ్రామం లో స్వచ్ఛత కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లను జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ కే సాహిత్ చేతులమీదుగా దుశ్శాలువాలతో జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఏ గ్రామమైనా అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆమె ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో, డి ఎల్ పి ఓ పి ఎస్ కుమార్,స్థానిక గ్రామ సర్పంచ్ రంజిత్, ఎంపిటిసి భీమలింగేశ్వరరావు, ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్స్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4 తేదీన వారపు సంత ఆశీల వేలంపాట

హుకుంపేట, మార్చి 28, ప్రభాతవార్త



మండలంలోని హుకుంపేట గ్రామ పంచాయతీ పరిధి ప్రతి శనివారం జరుగు వారపు సంత ఆశీలు వసూలు (2026-2027 సంవత్సరము నకు ) చేయటకు బహిరంగ వేలం పాట వేయుటకు హుకుంపేట పంచాయతీ పరిధిలో వారు 5000 రూపాయలు చెల్లించి ఆశీలు వేలంపాటలో పాల్గొనవచ్చు నని గ్రామ సర్పంచ్ సమీడా వెంకట పూర్ణిమ తెలిపారు. తేది 01-04-2026 బుధవారం రోజునా హుకుంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు హాజరు అయ్యి వేలం పాట పాడుకోవాలని వేలం అనంతరం పూర్తి వివరములతో కూడిన అగ్రిమెంట్ నకలు పంచాయతీ కార్యాలయంలో విధిగా సమర్పించవలెనని సర్పంచ్ తెలిపారు.

### నాంది ఫౌండేషన్ మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో

## లక్ష రూపాయలు కాఫీ రైతులకు ప్రోత్సక బహుమతులు

### గుర్రగరువు కాఫీ రైతులు ధన్యవాదాలు




పాడేరు,మార్చి28,ప్రభాతవార్త

నాంది ఫౌండేషన్ మరియు మ్యాక్స్ సొసైటీ, ఫోర్డ్ మెంబర్స్ వారు ఆధ్వర్యంలో అరకు వ్యాలీ మాలివలసలో ఎనిమిది మండలా లు జి.మాడుగుల, పాడేరు, హుకుంపేట, డుంబ్రిగూడ, పెదబయలు, ముంచంపుట్టు, అరకు వ్యాలీ, అనంతగిరి మండలాల కాఫీ రైతులతో సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఈవో మనోజ్ కుమార్,డేవిడ్,4 దేశాల ఫండర్స్ పాల్గొని మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో నాంది ఫౌండేషన్ కి సుమారు లక్షమంది రైతులు రిజిస్టర్ అయి ఉన్నారన్నారు.అనేక దేశాలు కాఫీ కొనుగోలు చేయడానికి ముందుకు రావడం వల్ల రైతులకు అధిక ధరలు వచ్చాయన్నారు. ఇలా పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీని కొనుగోలు చేయడానికి ముందుకు వస్తే ఆదివాసులు పండిస్తున్న కాఫీకి భవిష్యత్తులో కూడా మంచి గిట్టుబాటు ధర వస్తుందని సీఈఓ మనోజ్ కుమార్ చెప్పారు. గాంధీ ఫౌండేషన్ కాఫీ కాదు మిరియాలు, పసుపు, అల్లం, రాగి, రాజీనా, పనస, మామిడి ఇతర పంటలు కూడా కొనుగోలు చేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రతి సంవత్సరం 10 వేలు పైగా రైతులకు వివిధ రకాలైన పండ్ల మొక్కలనుఉచితంగా అందజేస్తున్నారు , దాంతో పాటు వారు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో రైతు నిర్ణయించిన రేటుకి కొనుగోలు చేసి విదేశాలకు పంపుతున్నానన్నారు.ఇలా రైతు ఐక్యమత్యంగా ఉండి తన పంటను అమ్ముకోగలిగితే దళారులను నిషేధించవచ్చని ఆయన అన్నారు.అంతే కాకుండా పెద్ద కంపెనీలు మన ఆదివాసి ప్రాంతంలో కొనుగోలు చేయడానికి రాకపోతే దళారులందరూ ముకుమ్మడిగా ఒకటై ధరలు పెంచడానికి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని వారు తెలియజేశారు. దాంతోపాటు 2026లో సుమారు 18 వేల కుటుంబాలు కాఫీ కొనుగోలు చేయడంతో వాళ్లు నాంది ఫౌండేషన్‌కి సహకారం అందించారని వారికి ప్రోత్సాహంగా మండలాలు వారిగా ఉత్తమ గ్రామాలను ఎంపిక చేసి అక్షరాల లక్ష రూపాయలు బహుమతులు అందజేశారు. వారిలో మండలాల లో పాడేరు మండలం మోడాపల్లి పంచాయతీ గుర్ర గరువు గ్రామానికి ఉత్తమ కాఫీ ప్రొఫ్యూర్ మెంట్ అవార్డుతో లక్ష రూపాయలు మాక్స్ సొసైటీ అధ్యక్షులు చిట్టిబాబు అలాగే నాంది ఫౌండేషన్ ప్రతినిధులు వారి చేతులు మీదగా ఈ బహుమతులు అందజేశారు. పాడేరు మండలంతో పాటు మిగతా మండలాలు కూడా ఇటువంటి బహుమతులు అందాయి. మొత్తం 7 మండలాలకు కూడా కొన్ని ప్రైజెస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎనిమిది మండలాల మూడు వేల మంది గిరిజనులు ప్రజలు పాల్గొన్నారనీ సర్పంచ్ పాలికి లక్కు, పేర్కొన్నారు. మోదపల్లి ఉపసర్పంచ్ కొర్ర సూరిబాబు, మోహన్ బాబు, పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విశ్రాంతి బల్లల ఏర్పాటు

గూడెం కొత్త వీధి,మార్చి 28, ప్రభాతవార్త

గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి, చర్చి ఆవరణల్లో కీర్తిశేషులు మాదిరి జోగినాదం, నూకలమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు మాదిరి చంటిబాబు ఆధ్వర్యంలో విశ్రాంతి బల్లలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మిత్రులు, శ్రేయోభిలాషులు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్ ఇమ్మానియేల్, గ్రామ పెద్దలు పనసల చిట్టిబాబు, గెమ్మెల సుబ్బారావు, మర్రి సుబ్బారావు, గ్రామ యువత అచ్చిబాబు, వసుపరి బాబా కిరణ్ (లాయర్), ఈశ్వరరావు, కృష్ణ, రవి, దినకరన్ తదితరులు పాల్గొన్నారు. విశ్రాంతి బల్లల ఏర్పాటు ద్వారా గ్రామ ప్రజలకు, భక్తులకు సౌకర్యం కలుగుతుందని, ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు మాదిరి చంటిబాబు కృతజ్ఞతలు తెలిపారు.



## అల్లూరి జిల్లాలో రోజు రోజుకు గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రతరం

### గగ్గోలు పెడుతున్న మహిళలు -జిల్లాలో గ్యాస్ కొరతతోమూత పడుతున్న హోటళ్లు -సకాలంలో గ్యాస్ పంపిణీకి ఐటిడిఏ అధికారులు చర్యలు తీసుకోవాలి

పాడేరు,మార్చి28,.ప్రభాతవార్త




అల్లూరిసేతారామరాజు జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత రోజు రోజుకు తీవ్ర తరం కావడంతో గ్యాస్ వినియోగదారులు గగ్గోలు పెడుతూ గ్యాస్ సిలిండర్లో గ్యాస్ అయిపోవడంతో వంటకు మహిళలు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. గ్యాస్ సిలెండర్ అయిపోవాడతో చుట్టూ ప్రక్కల ఉన్న ఇరుగు పొరుగు వారిని అడిగితే ఒకవేళ వారి వద్ద స్పేర్ ఉంటే అడుగుదామనుకున్నా వారి వద్ద గ్యాస్ ఐపోతే మన పరిస్తితి ఏమిటంటూ సహాయం చేద్దామన్నా చేసే పరిస్థితుల్లో లేనికారణంగా మారింది.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11 మండలాల్లో ప్రతి ఇంట్లో ఇదే పరిస్థితి నెలకొంది.కూటమి ప్రభుత్వం గ్యాస్ సిలెండర్లు,పెట్రోల్ కొరతలేదని సకాలంలో గ్యాస్..పెట్రోల్ సరఫరా చేస్తున్నామని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం గ్యాస్ సిలిండర్లు సరఫరా కావటం లేదు.గ్యాస్ సిలెండర్ కోసం అన్ లైన్ లో బుక్ చేసిన 45 రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ పంపిణీ జరుగుతుందని ప్రభుత్వం సంబంధిత మంత్రి, అధికారులు చెబుతున్న అది ఆచరణలో అమలు కావటం లేదు. గ్యాస్ బుక్ చేసినా రిజిస్టర్ అయిందని నలభై రోజులు దాటిన తర్వాత వస్తున్నా ఓటీపీ కోసం గ్యాస్




వినియోగదారులు సెల్ ఫోన్ మెసేజ్ కోసం మాట మాటకే చూస్తున్నా ఓటీపీ రాక ఇటు ఇంట్లో గ్యాస్ సిలెండర్ అయిపోయి మహిళలు నానా కష్టాలు పడుతున్నారు.జిల్లా కేంద్రం పాడేరులో ఐటిడిఏ నిర్వాహణలో ఇండాన్ గ్యాస్ ఏజెన్సీ ఉంది. అయితే గ్యాస్ బుక్ చేసిన వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ చుట్టూ తిరుగుతూ గ్యాస్ బుక్ చేసి 45 రోజులు దాటుతుంది..మాకు ఓటీపీ రావటంలేదు..గ్యాస్ ఐపోయి వంటకు నానా ఇబ్బందులు పడుతున్నామని కట్టెలతో వంటలు చేస్తూ కష్టాలు పడుతున్నామని ఐటిడిఏ గ్యాస్ ఏజెన్సీ అధికారులను అడుగుతున్నా మా చేతుల్లో లేదని అంతా కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందని ఓటీపీ వస్తేనే గ్యాస్ ఇవ్వగలం అంటూ ఐటిడిఏ గ్యాస్ ఏజెన్సీ అధికారులు చేతులెత్తేస్తున్నారు.గ్యాస్ వినియోగదారులు ఇన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని గ్యాస్ వినియోగదారులు సమస్యలు పరిష్కారానికి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారీ గాని,సంబంధిత జిల్లా అధికారులు చొరవ చూపకపోవడంపై వినియోగదారులు ముఖ్యంగా మహిళలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం..అధికారులు తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే గ్యాస్ సిలిండర్ల కొరతలేదని ఒకవైపు ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నా క్షేత్ర స్థాయిలో గ్యాస్ కొరతతో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారు.గ్యాస్ సిలిండర్లు బ్లాక్ లో తీసుకోవాలంటే ఒక సిలెండర్ 2,500 రూపాయలు వరకు లన్యం అయ్యే పరిస్థితులు అల్లూరి జిల్లా లో ప్రస్తుతం తాజా పరిస్తితి ఈ విధంగా నెలకొని ఉంది.గ్యాస్ నిల్వలు ఉన్నా జిల్లా లో ఉన్న గిరిజనులు గ్యాస్ దొరక్కా ఇబ్బందులు పడుతున్నారు.జిల్లాలో గ్యాస్ కొరత లేకుండా ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుని గ్యాస్ ఇబ్బందుల నుంచి ప్రజలను గట్టెక్కించాలని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు. అల్లూరి జిల్లాలో ఉన్న 11 మండలాల్లో 86,516 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.పశ్చిమాసియాలో యుద్ధాలు కారణంగా గ్యాస్ కొరత రావడంతో వినియోగదారులు గ్యాస్ బుక్ చేసినా ఓటీపీ సకాలంలో రాకపోవడంతో జిల్లాలో ఎంత మంది గ్యాస్ లేక ఇబ్బందులు పడుతున్నారో గణాంకాలు లేకపోయినా గ్యాస్ సిలిండర్లు రాక మన్య ప్రజలు కష్టాలకు గురవుతున్నారు. గ్యాస్ వినియోగదారులకు ఓటీపీ సకాలంలో వచ్చేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### మూతపడుతున్న హోటళ్ళు..!

అల్లూరి జిల్లాలో కమర్షియల్ ఇండాన్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవడంతో మన్యంలో ఉన్న పలు భోజన,టిఫిన్ హోటళ్లు రోజు రోజుకు మూతపడుతున్నాయి.కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు సరఫరా అధికారులు నిలిపివేయడంతో హోటళ్ళు యాజమానుల వద్ద ఉన్న గ్యాస్ సిలెండర్లతో ఇన్ని రోజులు నెట్టుకొచ్చారు. అయితే కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు పంపిణీ సరఫరా నిలిపివేయడంతో గ్యాస్ లేక హోటళ్లను గ్యాస్ కొరత కారణంగా ఆయా హోటళ్లు యజమానులు మూసివేస్తున్నారు.జిల్లా కేంద్రం పాడేరులో గ్యాస్ కొరత కారణంగా హోటళ్లు మూసివేస్తున్నారు.ఒకవేళ హోటళ్ల నిర్వాహకులు ఇళ్లకు సరఫరా అయ్యే గా సిలెండర్లను హోటళ్లు లో వాడితే కేసులు రాస్తామని హోటళ్లు నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేయడంతో గత్యంతరంలేని కారణంగా హోటళ్లకు తాళాలు వేసి మూసివేస్తున్నారు.గ్యాస్ పంపిణీ మరికొన్ని రోజులు ఇదే పరిస్తితి నెలకొంటే ఏజెన్సీ వ్యాప్తంగా హోటళ్లు మూతపడే పరిస్తితి నెలకొంది.ఇదే గా ఈ జరిగితే హోటళ్లలో భోజనం..టిఫిన్ లపై ఆధారపడి ఉన్న ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులు,ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్తితి నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలెండర్లు సకాలంలో పంపిణీ జరిగేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.అల్లూరి జిల్లా ప్రజలు కష్టాలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం..ఐటిడిఏ ఇండాన్ గ్యాస్ ఏజెన్సీ అధికారులపై ఎంతైనా ఉంది.లేదంటే మన్య ప్రజల ఆగ్రహానికి గురయ్యే అవకాశాలు ఎదుర్కోవలసి ఉంటుందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.గ్యాస్ సిలెండర్లు గోడౌన్ లో నిల్వలు ఉంచుకోవడం కాదని వాటిని వినియోగదారులకు సకాలంలో సరఫరా అయ్యేలా చూడటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.

## గిరిజన మహిళకు ఢీ కొట్టిన బైకు

డుంబ్రిగుడ, మార్చి 28, ప్రభాతవార్త



అరకు-పాడేరు రహదారిలోని జాతీయ రహదారిలో రోడ్డు దాటే క్రమంలో గిరిజన మహిళకు బైకు ఢీకొన్న సంఘటన. మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు పాడేరు మండలం మోదపల్లి పంచాయతీ బుర్రగురువు గ్రామానికి చెందిన కొర్రా కాసులమ్మ అనే గిరిజన మహిళ తోటి మహిళలతో అరకులోయ మండలం మాలిసింగరంలో నాంది పౌండేషన్ ఆధ్వర్యాన కాఫీ రైతులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి బయలుదేరారు కురిడిలోని పెదబ్రిడ్జి జాతీయ రహదారిలో వ్యక్తిగత అవసరాలను తీర్చుకునేందుకు తోటి మహిళలతో దిగి రోడ్డు దాటే క్రమంలో అరకు నుంచి వస్తున్న బైకు బలంగా ఢీకొంది. గాయాలతో కొట్టుమిట్టాడుతున్న ఆమెకు అసుపత్రికి తరలించేందుకు 108ను ఆశ్రయించారు అప్పటికి వాహనం అందుబాటులో లేకపోవడంతో డుంబ్రిగుడ పీహెచ్సీ వైద్యాధికారి రాంబాబు స్పందించి 'పీహెచ్సీకు చెందిన అంబులెన్స్లో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి ఆయన తరలించారు.

## పర్యావరణ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : ఇన్చార్జి ఎంపీడీవో విశ్వనాథ్




డుంబ్రిగుడ, మార్చి 28, ప్రభాతవార్త

గిరిజన గ్రామాలతోపాటు పర్యాటక కేంద్రాల పరిధిలో పర్యావరణ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పాటు పడి మాన భూముల సంరక్షణకు తోడ్పాటు నిద్దామని స్థానిక ఇన్చార్జి ఎంపీడీఓ విశ్వనాథ్ అన్నారు. మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో స్వచ్చరథాన్ని ఉప ఎంపీపీలు ఆనందరావు, లలిత, సూపర్ ఎంపీపీ సింహచలం, అధికారుల సమక్షంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చాదిద్దడానికి ప్రభుత్వం వాహనం సమకూర్చిందన్నారు. వస్తుమార్పిడి విధానంలో వాహనాన్ని ప్రభుత్వం సిద్ధం చేసింద న్నారు. దీనికి ముందు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను చేపట్టారు. ఇనుము, ఇతర ప్లాస్టిక్ వస్తువులు, అట్టపెట్టెలు వంటి సామాగ్రిలు అందజేస్తే ధరను బట్టి వస్తువులు అందజేస్తారని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్డీ నర్సింగరావు, అరకు సర్పంచ్ శారద తదితరులు పాల్గొన్నారు.




## యుద్ధ ప్రభావం కొంత.. ప్రక్క దారి మరికొంత..!

### వంటగ్యాస్‌కు నోచని కొయ్యూరు మండలకేంద్ర వినియోగదారులు

కొయ్యూరు మార్చి 28 ప్రభాతవార్త



ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య అనూహ్యంగా నెలకొన్న యుద్ధ ప్రభావంతో వంట గ్యాస్ కొరత కొంత ఏర్పడగా, ఉన్న గ్యాస్ నిల్వలను కూడా పక్కదారి పట్టించడంతో గత కొన్ని రోజులుగా మండల కేంద్రానికి చెందిన వంట గ్యాస్ వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. చింతపల్లి జిసిసి నుండి మండలానికి వంట గ్యాస్ సరఫరా కావాల్సి ఉంది. అయితే ప్రస్తుత యుద్ధ ప్రభావంతో కొరత కారణంగా సరఫరాలో కొంత జాప్యం ఏర్పడింది, అయితే చింతపల్లికి చేరిన గ్యాస్ బండలలో కొన్ని మండల కేంద్రానికి పంపినప్పటికీ అవి కూడా మధ్యలో పక్కదారి పడుతుండడంతో మండలానికి చెందిన వినియోగదారులు గ్యాస్ కు నోచుకోలేకపోతున్నారన్న విమర్శలు వినబడుతున్నాయి. మండలంలో ఆన్లైన్ ద్వారా గ్యాస్ బుక్ చేసిన వినియోగదారులకు కూడా గ్యాస్ డెలివరీ చేయకుండానే డెలివరీ చేసినట్టు మెసేజ్లు వస్తుండడంతో మరి ఆ గ్యాస్ ఏమైనట్టోనన్న? అనుమానాలు కలుగుతున్నాయి. శనివారం మండలానికి వచ్చిన గ్యాస్ వాహనం మండల కేంద్రానికి చేరకముందే గ్యాస్ అయిపోవడంతో స్థానికులు విస్మయం చెందుతున్నారు. బుకింగ్ తో పని లేకుండా గ్యాస్ బండలు విక్రయించినట్టు, అందులో కొన్ని ప్రక్క జిల్లా గ్రామాలకు తరలి వెళ్లినట్టు స్థానికంగా విమర్శలు పెద్ద ఎత్తున వినబడుతున్నాయి. ఈ మేరకు మండల వినియోగదారులంతా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## గిరిజన సహకార సంస్థకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు

### అవార్డు అందుకున్న జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎస్. శోబిక

పాడేరు,మార్చి28,ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ విభాగంలో స్కోచ్-2025 ప్రతిష్టాత్మక అవార్డును గిరిజన సహకార సంస్థ (జిసిసి) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.ఎస్.శోబిక ఐఏఎస్ అందుకున్నారు. శనివారం న్యూ ఢిల్లీలో నిర్వహించిన స్కోచ్ -2025 అవార్డు కార్యక్రమంలో జిసిసి ఎండి శోబిక స్వీకరించారు. "న్యాయమైన మార్కెట్ వ్యవస్థలు, వ్యాపారావకాశాల ద్వారా గిరిజన జీవనోపాధుల అభివృద్ధి, సాధికారత" అనే థీమ్ ఆధారంగా గిరిజన సహకార సంస్థ చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేయబడింది. గిరిజన రైతులకు న్యాయమైన మార్కెట్ సౌకర్యాలు కల్పించడం,. ప్రాసెసింగ్, మార్కె టింగ్ వ్యవస్థలను బలోపేతం చేయడం, గిరిజన మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిం చడం ద్వారా గిరిజన జీవనోపాధుల అభివృద్ధికి జిసిసి కృషి చేస్తుందని ఎండి శోబిక స్పష్టం చేసారు. గిరిజన సంక్షేమం, జీవనోపాధుల అభివృద్ధి కార్యక్రమాల భాగంగా గిరిజన సహకార సంస్థ పలు ముఖ్యమైన చర్యలను అమలు చేస్తోందన్నారు. చిన్న తరహా అటవీ ఉత్పత్తుల (ఎంఎఫ్పి) కొనుగోళ్లలో కనీస మద్దతు ధర (ఎంఎఫ్పి) విధానానికి అనుగుణంగా పారదర్శకమైన కొనుగోలు వ్యవస్థను అమలు చేసి గిరిజన సేకరణ దారులను దళారుల నుంచి రక్షిస్తూ స్థిరమైన ఆదాయాన్ని అందిస్తోందనీ ఎండి పేర్కొన్నారు.వన్ ధన్ వికాస్ కేంద్రాలు, వన్ ధన్ ప్రొడ్యూసర్ ఎంటర్ప్రైజ్ సొసైటీలను బలోపేతం చేసి గిరిజన స్వయం సహాయక సం ఘాలు, ముఖ్యంగా మహిళలకు నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, విలువ ఆధారిత వ్యాపారావ కాశాలను కల్పిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ కోసం ప్రదర్శనలు, ట్రేడ్ ఫెయిర్లు మరియు బ్రాండింగ్ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్పత్తులకు మంచి గుర్తింపు మెరుగైన ధరలు సాధించే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. అటవీ వనరులపై గిరిజన హక్కులను రక్షిస్తూ, సంప్రదాయ జీవన విధానాలను కాపాడుతూ, స్థిరమైన సేకరణ విధానాలను ప్రోత్సహిస్తోందన్నారు. కొనుగోలు, ప్రాసెసింగ్ కార్యకలాపాల్లో డిజిటల్ చెల్లింపులు, ఈ-ఆక్షన్ వ్యవస్థ, నాణ్యత నియంత్రణ, సాంకేతిక పర్యవేక్షణ ద్వారా పారదర్శకత, సమర్థతను పెంచుతోందనీ ఆమె అన్నారు. గిరిజన ఉత్పత్తులకు న్యాయమైన ధరలు కల్పించడం, గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా గిరిజన సంక్షేమం, ఆర్థిక సాధికారతను పెంపొందిస్తున్నందుకు ఈ అవార్డు లభించిందనీ జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ శోబిక అన్నారు. ఈ అవార్డు గిరిజన రైతుల కృషి, సంస్థ సిబ్బంది అంకితభావం మరియు ప్రభుత్వం అందిస్తున్న నిరంతర సహకారానికి గుర్తింపుగా లభించిందని ఆమె హర్షం వ్యక్తం చేసారు. భవిష్యత్తులో గిరిజనుల ఆర్థికాభివృద్ధి, న్యాయమైన మార్కెట్ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి గిరిజన సహకార సంస్థ కట్టుబడి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించడం గిరిజన సహకార సంస్థకు గర్వకారణమని పేర్కొంటూ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి మరియు గిరిజన జీవనోపాధుల సాధికారత కోసం మరింత కృషి కొనసాగిస్తామని ఎండి అన్నారు.

## బాలారం సర్పంచ్‌కు అరుదైన గౌరవం..!

### టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో సీఎం చంద్రబాబుతో పాల్గొనే అవకాశం

కొయ్యూరు మార్చి 28 ప్రభాతవార్త



మండలంలోని బాలారం సర్పంచ్ అప్పన అప్పలనర్స కు అరుదైన అవకాశం లభించింది. ప్రతి ఏడాది టీడీపీ ఘనంగా నిర్వహించే పార్టీ ఆవిర్భావ వేడుకలు ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్న విషయం తెలిసిందే. తెలుగుదేశం పార్టీ ఈ సారి ఆవిర్భావ దినోత్సవంను కార్యకర్తలతో కలిపి నిర్వహించాలని నిర్ణయించి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలో విశేష సేవలు అందించి పార్టీనే నమ్ముకొని ఉన్న 19 మంది కార్యకర్తలను అధినేతతో పాటు స్టేజ్ పై కూర్చొనే కార్యక్రమం నిర్వహించడం తో పాటు రోజంతా సీఎంతో కలిసి పాల్గొనే అవకాశం కల్పించాలని నిర్ణయించి రాష్ట్ర వ్యాప్తంగా 19 మంది కార్యకర్తలు నాయకులను గుర్తించింది. టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉండి 3 సార్లు తెలుగుదేశం పార్టీ నుండి సర్పంచ్ గా ఎన్నికైన బాలారం సర్పంచ్ అప్పన అప్పలనర్సను పార్టీ గుర్తించి అధినేతతో పాటు ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినట్టు పార్టీ కార్యాలయం నుండి సర్పంచ్ కు సమాచారం అందింది. సర్పంచ్ అప్పలనర్స కుమారుడు అప్పన శ్రీరాములు పార్టీ నియోజకవర్గ నాయకుడుగా గుర్తింపు పొంది బాలారం నుండి పార్టీ సర్పంచ్ గా పని చేస్తూ కరోనా సమయం లో మృతి చెందారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతం నుండి కొయ్యూరు మండల నాయకురాలను పార్టీ అధిష్టానం గుర్తించడం పట్ల మండల నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ- పార్టీ తనకి ఈ గౌరవం కల్పించడం పట్ల అధినేతకు జీవితాంతం రుణపడి ఉంటామని అలాగే గ్రామంలో మండలంలో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్తానని చెప్పారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన చింతపల్లి ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా

గూడెం కొత్తవీధి, మార్చి 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండల కేంద్రం లోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను చింతపల్లి ఏ ఎస్ పి నవ జ్యోత్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తో కలిసి ఇక్కడి ఏ, బీ కేంద్రాలను సందర్శించారు. పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పరీక్ష కేంద్రాల పరిసరాల్లో పరీక్ష జరుగుతున్న సమయంలో పక్కాగా 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. పరీక్ష సమయంలో గుంపులుగా తిరిగితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలన్నారు. పరీక్షలకు రాసే విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పావని, పరీక్ష కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

## దిక్సూచులు నేలకొరిగి.. మార్గం తెలియక వాహనదారుల తికమక





(రాంబిల్లి, మార్చి 28, ప్రభాతవార్త)

రాంబిల్లి మండలంలో మార్గం చూపే దిక్సూచులు లేకపోవడం ఉన్నా నేలకొరిగిపోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, అచ్చుతాపురం జంక్షన్‌లో ఫ్లై ఓవర్ పనులు జరుగుతుండడంతో వాహనాలు వెంకటాపురం నుండి ఎస్ఈజెడ్ కాలనీ మీదుగా పరిశ్రమలకు వెళ్ళటానికి తాత్కాలికంగా మార్గాన్ని ఏర్పాటు చేశారు, కానీ వాహనదారులకు మార్గ సూచికలు సరిగ్గా లేకపోవడం కనిపించకపోవడం వలన సుమారు పది కిలోమీటర్ల వరకు రాంబిల్లి మండల కేంద్రానికి చేరుకొని అక్కడ నుండి తిరిగి వెనక్కు వెళ్లి పరిశ్రమలకు చేరుకుంటున్నారు, ఇటీవల గాలులు, వర్షాలు, నిర్వహణ లోపం కారణంగా అనేక చోట్ల సైన్ బోర్డులు పడిపోయి పక్కకు కొట్టుకుపోయాయి, మరికొన్నిచోట్ల పూర్తిగా నేల మీద పడి కనిపించకుండా పోయాయి, మరి కొన్ని చోట్ల సైన్ బోర్డులు కనిపించకుండా స్థానిక నాయకులు, పుట్టినరోజు పెళ్లిరోజు కటౌట్స్ అడ్డుగా పెట్టడం వలన రహదారిపై వెళ్లే వాహనదారులు ఎటు వెళ్ళాలో అర్థం కాక ఆగి అడగవల సిన పరిస్థితి ఏర్పడుతుంది, ముఖ్యంగా బయటి ప్రాంతాల నుంచి వచ్చే లారీ డ్రైవర్లు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, స్థానికులు చెబుతున్న ప్రకారం ఈ సమస్య చాలా రోజులుగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని వారు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పడిపోయిన సైన్ బోర్డులను వెంటనే పునరుద్ధరిం చడంతోపాటు కొత్తగా స్పష్టమైన దిక్సూచులు ఏర్పాటు చేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ ఉమా సహిత బాల త్రిపుర సుందరి సమేత శ్రీ బుర్రేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం

ఎస్.రాయవరం, మార్చి 28, ప్రభాతవార్త



శ్రీ ఉమా సహిత బాల త్రిపుర సుందరి సమేత శ్రీ బుర్రేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం ఆది వారం జరుగునని ఆలయ అర్చకులు వినయ్ శర్మ తెలియజేశారు. ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభి షేకములు, శ్రీ బాలా త్రిపుర సుందరి సామూహిక లలిత సహస్ర పారాయణ కుంకుమ అర్చన, సాయం త్రం ఎదురు సన్నాహం తదుపరి ఆలయంలో కళ్యాణం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దలు గ్రామస్తులు అందరు పాల్గొంటారని ఆయన తెలియజేశారు.

## పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన

ఎస్.రాయవరం మార్చి 28, ప్రభాతవార్త




మండలంలో శనివారం పలు గ్రామ పంచాయతీలలో డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామ పంచాయతీ లలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజ లకు ప్రత్యేక అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ కార్యాలయాలను పరిశుభ్రతతో ఉంచు కోవాలని శుభ్రం చేసే పనులలో భాగస్వాములు కావాలనిపరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చునని అయన అన్నారు. దార్ల పూడి గ్రామ పంచాయతీ లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సుభాషిణి. ఉప సర్పంచ్ పి.శ్రీను, .పంచాయతీ కార్యదర్శి వి.గంగరాజు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే భూముల పరిరక్షణకు చర్యలు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ప్రభావతం రైల్వేశాఖ పరిధిలో రైలు పట్టాలకు ఇరు వైపులా వున్న రైల్వే భూముల పరిరక్షణకు చర్యలు చేపడు తున్నారు. ముందుగా సర్వే రాళ్లు వేసిన అనంతరం గట్టి ఐరన్ పెన్సింగ్ వేస్తున్నారు. 20 రోజుల నుంచి ఈ పనులు జరుగుతున్నాయి. గుల్లిపాడు రైల్వేస్టేషన్ పరిధిలో చినదొడ్డిగల్లు శివారు అప్పలరాజుపేట, రమణయ్యపేట గ్రామాలకు మధ్య వున్న రైల్వే ట్రాక్కు ఇరువైపులా రైల్వే భూములను దురాక్రమణ నుంచి కాపాడి పెన్సింగ్ వేస్తున్నారు.

## చోడవరం పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛత కార్యక్రమం

చోడవరం, మార్చి 28, ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు శనివారం చోడవరం పోలీస్ స్టేషన్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్ర మం నిర్వహించారు. ఈ సంద ర్భంగా చోడవరం పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రపరచారు. ఆవరణలో పెరిగి పోయిన తుప్పలను డొంకలను పనికి రాని వస్తువులను తొలగించారు. ఎస్ హెచ్ఓ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోర్స్ సిగ్రిగేషన్ జీరో వేస్టేజ్ లైఫ్ స్టైల్స్

చోడవరం, మార్చ్ 28, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం నిర్వహణలో శనివారం సోర్స్ సిగ్రిగేషన్ జీరో వేస్టేజ్ లైఫ్ స్టైల్స్“ మూల విభజన సున్నా వ్యర్థ జీవనశైలి “ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న “స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర” కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారంలో భాగంగా కార్యక్రమాలను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని కళాశాల అధ్యాపకులు విద్యార్థుల చేత కార్యక్రమాన్ని నిర్వహించారు. సోర్స్ సిగ్రిగేషన్ వేస్టేజీ లైఫ్ స్టైల్స్ పై విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరము కళాశాల ప్రాంగణము కళాశాల తరగతి గదులు, కళాశాల టాయిలెట్స్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేటట్టు, పీజీ ల్యాబ్స్ గార్డెన్స్ అందంగా తయారు చేశారు. ఐక్యుఏసి సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, ఈ కార్యక్రమానికి జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ రత్నభారతి, డి.మాల్యాద్రి, బి.పిచ్చమ్మ, సీనియర్ అధ్యాపక్ టు అధ్యాపకులు హెచ్ సుదీర్, వి.అప్పలనాయుడు, డా.కృష్ణారావు, డా.రాధాకృష్ణ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సంధ్య శ్రీ, డాక్టర్ సూర్యవతి, డా.వాసు దేవరాజు, డాక్టర్ శ్రీవెంకటేష్, సరస్వతీ, రామలక్ష్మి, కోమల, కామర్స్ శ్రీనివాసరావు, డా.సంతోష్, హేమ గణేష్, పాల్గొన్నారు.



## ముక్క శ్రీనును సత్కరించిన కూటమి నాయకులు



నక్కపల్లి, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ముక్క శ్రీను నక్కపల్లి పట్నంనకు చెందిన కూటమి నాయకులు సత్కరించారు. నక్కపల్లి వచ్చిన ఆయనను పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలు ఆయనతో మాట్లాడారు. ఆయన సత్కరించిన వారిలో కర్రి వెంకట సత్యనారాయణ( కెవి), కర్రీ నానాజీ, రాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా గౌరీ పరమేశ్వరులు ఉత్సవం..

### గౌరీ పరమేశ్వరుని దర్శించుకున్న ఆడారి ఆనంద్ కుమార్, రమా కుమారి





ఎలమంచిలి, మార్చి 28, ప్రభాతవార్త

పట్టణంలో పాత వీధిలో గల గౌరీ పరమేశ్వర ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సంస్కృతి కార్యక్రమాలు శ్రీరంగ పట్నం వారి వెంకటేశ్వర స్వామి కలా బృందం ప్రజ లను బాగా ఆకట్టుకుంది, కోలాటాలు, పులి వేషాలు కార్యక్రమాలతో ఘనంగా ఊరేగింపు పాత వీధి నుండి పట్టణంలో గల పాత జాతీయ రహదారి మీదుగా ఈ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అయోధ్యపురి నాగరాజు, భాస్కరరావు, పైడికొండ, బొడ్డేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ సారీ ఢీకొని మరోవాహనం డైవర్ మృతి

### ముగ్గురికి తీవ్రగాయాలు .. స్థానికుల ఆందోళన

అనకాపల్లి,ప్రభాతవార్త





మైనింగ్ లారీల దూకుడుకు కళ్లెం వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలంటూ అనకాపల్లి సబ్బవరం జాతీయ రహదారి రేబాక జంక్షన్ వద్ద గ్రామస్తులు సర్వీస్ రోడ్డుపై టెంటు వేసి శనివారం రాత్రి నిరసన చేశారు. జంక్షన్లో ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన మైనింగ్ లారీ ఢీకొట్టడంతో పాటు డ్రైవర్ను ఈడ్చుకెళ్ళిందని, దీంతో డ్రైవర్ నాగరాజు- 33, చక్రాల కింద పడి మృతి చెందడం అక్కడున్న వారిని కలచివేసింది. సమీపంలో రోడ్డు పక్కన నిల్చున్న మరో ముగ్గురు యువకులను ఢీకొట్లంతో ఇద్దరూ తీవ్ర గాయాలు పాలయ్యారు. దీంతో స్థానికులతో పాటు బాధితుల కుటుంబ సభ్యులు రోడ్డుపై టెంటు వేసి ఆందోళన వ్యక్తం చేశారు. మైనింగ్ లారీల దూకుడు పై భరోసా ఇచ్చేంతవరకు మృతదేహాన్ని తీసేది లేదంటూ పట్టుబట్టారు. మృతుడు సబ్బవరం మండలం నారపాడు గ్రామానికి చెందిన సిమ్మసిరీ నాగరాజు (33), అతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ ప్రమాదంలో రోడ్డు పక్కన ఉన్న మరో ముగ్గురు యువకులు గాయాలపాలయ్యారు. వారిది అనకాపల్లి మండలం కాపుశెట్టివానిపాలెం గ్రామం. రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టంకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు..కాపుశెట్టి వానిపాలెం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు కరణం శేషాద్రి, కరణం తేజ, కరణం బాలాజీ తీవ్ర గాయాలు పాలయ్యారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపించాలి : ప్రగడ నాగేశ్వరరావు

(అచ్చుతాపురం మార్చి 28 ప్రభాతవార్త)



తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు 29వ తేదీ ఆదివారం జరుగు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డు గ్రామాల్లో తప్పనిసరిగా పార్టీ జెండా ఎగరవేయాలని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరడమైనది.

## పాము గణేష్ కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నాయకులు ముక్క శ్రీను



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు మన బాల వాణిపాలెంలో ఉన్న పాము గణేష్, సత్యనారాయణ కుటుంబాన్ని జనసేన పార్టీ నాయకులు ముక్క శ్రీను పరామర్శించారు. ఇటీవల గణేష్ సోదరుడు తాతారావు మృతి చెందిన విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న శ్రీను ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



కొయ్యూరు, మార్చి 28, ప్రభాతవార్త

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కర్రి సుధ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యానికి చాలా ముఖ్యమని తెలిపారు. చుట్టూ ఉన్న ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. అలాగే చెట్లను పెంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని కాపాడుకోవడం గురించి వివరించారు. ప్రధానంగా చెత్తను మూలంలోనే వేరు చేసి, వ్యర్థాలు లేని జీవన విధానం పై అవగాహన కల్పించారు. చెత్తను తడి-పొడిగా వేరు చేయడం, మళ్లీ ఉపయోగించడం (పునర్వినియోగం), పునరుత్పత్తి చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు. విద్యార్థులు ఒక్కొక్క మొక్కను నాటి, కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డా.వి.కె.టి. మహాలక్ష్మి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సాసా కోఆర్డినేటర్ డా.డి.రాజుబాబు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ పి.మంగమ్మ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రతపై మంచి అవగాహన ఏర్పడింది.

## పెదవలస వారపు సంత ఆశీలు వసూలుకు 31న బహిరంగ వేలం



గూడెం కొత్తవీధి, మార్చి 28, ప్రభాతవార్త

గూడెం కొత్తవీధి మండలం పరిధిలోని పెదవలస గ్రామపంచాయతీకి చెందిన వారపు సంత ఆశీలు వసూలు హక్కుల కోసం ఈ నెల 31న బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయితీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ తెలిపారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ వేలం కార్యక్రమం గ్రామ సర్పంచ్ పి.కృష్ణారావు ఆధ్వర్యంలో జరుగుతుం దని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గలవారు అదే రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తదుపరి మధ్యాహ్నం 3 గంటలకు అధికారికంగా వేలం పాట నిర్వహించబడుతుందన్నారు. పాల్గొనదలచిన వారు సమయానికి హాజరు కావాలని కోరారు.

## కిండంగి గ్రామంలో విశ్రాంతి బెంచీలు ఏర్పాటు

### దాతలకు ఘన సత్కారం

పాడేరు,మార్చి28,ప్రభాతవార్త





పాడేరు మండలం కిండంగి గ్రామ సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి అభ్యర్థన మేరకు కిండంగి గ్రామం లో విశ్రాంతి బెంచీలు ఏర్పాటు చేసిన గ్రామ ఉద్యోగస్తులు, గ్రామ పెద్దలు, గ్రామంలో ఉన్న రామా లయంలో వచ్చే భక్తులు విశ్రాంతి నిమిత్తం, స్మశానం వద్ద అంత్య క్రియలు నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం ఈ బెంచిలు ఏర్పాటు చేయడం జరిగింది, బెంచీలు విరాళ దాతలైనా రిటైర్డ్ ఎంఈఓ ఎస్.రామచంద్రరావు, కూడా సిద్దేశ్వరరావు సోమరాజు లను శాలువాలు కప్పి ఘనంగా సర్పంచ్ శ్రీలక్ష్మి విశ్వనాథ్ దంపతులు, మాజీ ఎంపీపీ రమణ మూర్తి, టిడిపి రాష్ట్రకార్యదర్శి బొర్రా నాగరాజు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్థలాల కేటాయింపు చేయాలని.. ముఖ్యమంత్రికి వినతి

నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు 2018 సంవత్సరంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తూ ఇచ్చిన పట్టాలకు తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి వినతి పత్రం అందజేశారు. విజయవాడ లో జరిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ 11వ ప్లీనరీ సమావేశానికి వచ్చిన ఆయనకు ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్ర రావు, పాయకరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ లు కలిసి ముఖ్యమంత్రికి గతంలో ఇచ్చిన పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా చందర్రావు మాట్లాడుతూ గతంలో ప్రస్తుతం ఎమ్మెల్యేగా ప్రస్తుత హోమ్ మంత్రిగా ఉన్న వంగలపూడి అనిత అర్హత కలిగిన 27 మంది పాత్రికేయులకు ఉపమాక పంచాయతీ శివారు సారి పల్లివానిపాలెం గ్రామంలో ఇండ్ల స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేశారని ,పట్టాలు అయితే మంజూరు చేశారు. కానీ ఇంతవరకు ఇండ్ల స్థలాలు కేటాయించలేదని ఆ విషయమే ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగిందని చెప్పారు. పూర్తిస్థాయి వివరాలను వినతిపత్రం ద్వారా ముఖ్యమంత్రికి తెలియజేశారు.

## పట్టపగలే మట్టి అక్రమ రవాణా : చూసి చూడనట్టే అధికారులు

రాంబిల్లి మార్చి 28, ప్రభాతవార్త

రాంబిల్లి మండలంలో పట్టపగలే ఎలాంటి భయం లేకుండా లారీలతో మట్టి తరలిస్తుండడం స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది, ప్రభుత్వ అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ అక్రమ కార్యక లాపాలు వలన ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారు అని గ్రామస్తులు వాపోయారు, ప్రత్యక్షంగా కనిపిస్తున్న ఈ మట్టి దందాను అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది, కొంతమంది వ్యక్తులు అధికారుల నిర్లక్ష్యాన్ని అవకాశంగా తీసుకొని మట్టి తవ్వకాలను విస్తృతంగా కొనసాగిస్తున్నారు, పగలే ట్రక్కులు తిరుగుతున్న ఎవరు అడగడం లేదు, రాత్రి అయితే మరింత ఎక్కువగా రవాణా జరుగుతోందని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పర్యావరణ నిపుణులు కూడా ఈ సమస్య పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, నియంత్రణ లేకుండా మట్టి తవ్వకాలు జరగడం వల్ల భూగర్భ జలాల పై ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



29skl13:29skl13.qxd 28-03-2026 22:35 Page 1



## డోలపేట శ్మశాన వాటిక విషయంలో గ్రామస్థుల ఆవేదన



రాజాం, మార్చి 28 ప్రభాతవార్త: రాజాం పట్టణ పరిధిలో డోలపేట సమీపంలో వాటర్ ట్యాంక్ ప్రక్కన ఉన్న స్మశాన వాటికలో పేద, మధ్యతరగతి, వాళ్లకు దహన సంస్కారాలు చేయటానికి వచ్చిన వారికి కర్రలు, అదే విధంగా అస్తికులు భద్రపరచుకునే వాళ్లకు లాకర్లు పెట్టి ఉచితంగా సదుపాయం ఏర్పాటు చేస్తున్నామని సాయి సేవ సమితి సభ్యులు గోక మహేశ్వరరావు తెలిపారు. స్మశాన వాటికకు వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మా కుటుంబీకులు జ్ఞాపకార్థంతో ఇది ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ స్మశాన వాటిక విషయంలో అందరికీ తెలిసే విధంగా సేవా సమితి సభ్యులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఇటీవల స్మశాన వాటికలో సుమారుగా 3 లక్షలు సొంత నిధులతో ఖర్చు చేసి శివుడు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా స్మశాన వాటిక విషయంలో ముస్ముందు ఇంకా అభివృద్ధి చెందే విధంగా మా సేవా సమితి సభ్యులు అలాగే గ్రామస్తులు కృషి చేస్తామని తెలిపారు. ఇది ఓర్వలేక మా సభ్యుల్లో కొందరు తప్పుడు ఆలోచనలతో మేము చేసే ప్రతి పనికి అడ్డుపడుతూ వస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ప్రజలందరికీ మంచి చేసే విధంగా మేము ప్రయత్నం చేస్తుంటే మాపై కొందరు బురదజల్లే ప్రయత్నం చేయడం తగదని సూచించారు. ఇకనైనా సాయి సేవ సమితి సభ్యులు అందరు కూడా ఏకతాటిపై సహకరించి స్మశాన వాటికను అభివృద్ధి చేసే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు. సమావేశంలో సాయి సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎంఆర్ఐటీ యూనివర్సిటీ విద్యార్థుల ప్రతిభ



రాజాం, మార్చి 28 ప్రభాతవార్త : ఈ నెల తేదీ 25, 26, 27 లలో అమరావతి ఎస్ఆర్ఎం విశ్వ విద్యాలయంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన క్వాంటమ్ కంప్యూటింగ్ హ్యాకథాన్‌లో స్థానిక జిఎం ఆర్ఐటి విశ్వ విద్యాలయానికి చెందిన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థుల బృందం (వెంకటకృష్ణ, అబ్దుల్ యూనస్, రాజేశ్వరి, జ్ఞానేం ద్ర, రేష్మ) విజయం సాధించింది. ఈ పోటీలో మేము ఒక సమస్యను ఎంచుకుని, దానికి సంబంధించిన సాంకేతిక పరిష్కారాన్ని వివరించే ప్రెజెంటేషన్ సమర్పించామని విద్యార్థి బృందం తెలియజేశారు. ఈ హ్యాకథాన్‌లో ప్రథమ స్థానంలో నిలిచి 25,000 నగదు పురస్కారాన్ని, ప్రశంసాపత్రాన్ని పొందారు. ఈ విజయం పట్ల జిఎంఆర్ఐటి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. జె.గిరీష్, ప్రిన్సిపాల్ డా. సి. ఎల్. వి.ఆర్.ఎస్.వి.ప్రసాద్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.అట్టాడ వెంకటరమణ హర్షం వ్యక్తపరిచారు.

## అబ్బురపరిచిన గణిత అంగుష్టావదానం



కంచిలి, మార్చి 28 ప్రభాతవార్త: ప్రముఖ గణిత శాస్త్రవేత్త ఆర్యభట్ట జయంతి సందర్భంగా శనివారం కంచిలి మండలం, చొట్రాయిపురం ఎంపిపి స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు, గణిత అవధాని మడ్డు తిరుపతిరావు మాస్టర్ సమన్వయకర్తగా వ్యవహరిస్తూ, విద్యార్థులు బంగారి చాత్విక్ (5వ తరగతి), కర్రి చాందిని (5వ తరగతి)లచే నిర్వహించిన వినూత్న గణిత అంగుష్టావధానం మిగతా విద్యార్డులకు ఆద్యంతం అబ్బుర పరిచింది.

## రామచంద్రాపురం మాజీ సర్పంచ్ మృతి



ఆమదాలవలస, మార్చి 28, (ప్రభాతవార్త): రామచంద్రాపురం మాజీ సర్పంచ్ ఇప్పిలి సూర్యారావు (80) శనివారం తెల్లవారు జామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆము దాలవలస రామచంద్రాపురం పంచాయతీ పొన్నంపేట గ్రామానికి చెందిన ఇప్పిలి సూర్యారావు టిడిపి సర్పంచ్‌గా రెండుసార్లు పంచా యితీకి ప్రాతినిధ్యం వహించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారు లు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తెలుగుదేశం ఆవిర్భావం నుండి మంచి నాయకుడిగా కార్య కర్తగా గుర్తింపు పొందారు. ఈయన మృతదేహాన్ని మాజీ ఎంపీపీ ప్రతినిధి, రాష్ట్రకాళింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మంచి అంకితభావంతో పనిచేసే టిడిపి కార్యకర్తలు పోగొట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఇప్పిలి సూర్యారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## వైభవంగా రాములోరి కల్యాణం



ఇచ్ఛాపురం, మార్చి 28, ప్రభాతవార్త: శ్రీరామ వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కోదండ రామ స్వామివారి కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగాయి. స్థానిక కోదండ రామాలయంలో శనివారం ఉదయం సుప్రభాతసేవ, నిత్యారాధనల అనంతరం కళ్యాణవేడుకలకు ప్రారంభించారు. వజ్రపు ప్రేమ్‌సాయి, జాహ్నవి, వారి కుటుంబ సభ్యులు కంకణా లు ధరించి, పూజలను నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కళశ స్థాపన, మండపా రాధన, కళ్యాణఘట్టాలను జరిపించారు. ఆలయ అర్చకులు ఎస్.పద్మకుమార్ ఆచార్యులు ఈ వైదిక కార్యక్రమాన్ని జరిపించారు. భక్తులు స్వామివారికి అభిషేక ఘట్టంలో పాల్గొన్నారు. పలువురు భక్తులు కల్యాణరామునికి కట్నాలను చదివించి, దీవెనలు పొందారు. ముత్యాలతో కూడిన తలంబ్రాలను తలపై వేసుకుని తన్మయుక్తం పొందారు. అందరూ సామూహికంగా శ్రీరామనామస్మరణతో పులకించారు. సీతారాముల కల్యాణ వేడుకల సందర్భంగా స్వర్ణభారతి విద్యాసంస్థల అధ్యక్షులు చాట్ల తులసీదాస్, ఏఎంసీ మాజీ అధ్యక్షురాలు చాట్ల సుజాత, కో ఆర్డినేటర్ మహేశ్వరిలు కల్యాణవిందును ఏర్పాటు చేశారు. వందలాది మంది ఈ అన్నప్రసాద స్వీకరణలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు ప్రత్తి శ్రీలక్ష్మి, సాకేత్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## నేడు టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు : ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆమదాలవలస, మార్చి 28 (ప్రభాతవార్త): ఆమదాలవలస నియోజవర్గం సంబంధించి ఆదివారం టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఆవిర్భవ దినోత్సవం సంధర్భంగా కొర్లకోట రోడ్డులో గల శ్రీనివాస కళ్యాణమండపం నందు పార్టీ ఆవిర్భవ దినోత్సవ కార్యక్ర మం, సమావేశం ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ముందుగా ఉదయం 10 గంటలకు కె వి కె దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తారు. అనంతరం టీడీపీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అయినందువల్ల పార్టీ ప్రారంభం నుండి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాలను గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, కన్వీనర్లు, కొ కన్వీనర్లు, కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

## పెద్దలక్ష్మీపురం గ్రామస్థులకు ఊరట

### డ్రైనేజీ సమస్యతో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ



మెళియాపుట్టి, మార్చి 28 ప్రభాతవార్త : మండలంలోని పెద్ద లక్ష్మీపురం గ్రామానికి టెక్కలి నుండి వచ్చే ఆర్టీసీ బస్సు గత 25 రోజులుగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో బస్సు తిరగడానికి ఉన్న డ్రైనేజీపై ప్లేట్లు విరిగిపోవడంతో బస్సు రాకపోక లకు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై స్పందించిన మాజీ సర్పంచ్ బుర్ల లలిత శ్రీనివాస్, స్థానికుల సహకారంతో డ్రైనేజీపై కొత్త ప్లేట్లు అమర్చించారు. ప్లేట్లు అమర్చిన తరువాత బస్సు తిరిగి గ్రామానికి రాకపోకలు ప్రారంభమయ్యాయి. దీంతో గ్రామ ప్రజలు ఊరట చెందారు. వంజంగి రమేష్, బి.రిషికేశ్వరరావు, ఎం.శశిభూషణరావు, ఎం.ఆనంద్, ఏ.దివాకర్, జోగారావు, మణి, రవిచంద్ర తదితరులు సహకరించారు.

## మూడు కిలోల గంజాయితో ఇద్దరి అరెస్తు



ఇచ్ఛాపురం, మార్చి 28 ప్రభాతవార్త : ఒడిశా నుండి తమిళనాడుకు 3.60 కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సిఐ ఎం. చిన్నంనాయుడు చెప్పారు. సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒడిశా నుండి నాగరాజు మురుగన్, ఎన్. రాజీ అనే యువకులు కిలో వెయ్యి రూపాయలకి కిరాయి మాట్లాడికొని సమంతపూర్ చంచల్‌కి వెళ్లి బజార్ దొలైతో బేరం కుదుర్చుకుని ఇచ్ఛాపురం రైల్ స్టేషన్‌కి వస్తుండగా టౌన్ ఎస్ఐ ఎం.ముకుందరావు అరెస్ట్ చేసి, సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చెప్పారు.

## పరసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత : కలెక్టర్



ఆమదాలవలస, మార్చి 28 (ప్రభాత వార్త) : మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రత మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమదాలవలస మండలంలో అక్కులపేట, దూసి, తొగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆకస్మిక పర్యటన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిసరాల శుభ్రతపై కలెక్టర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ రోజు ఆరోగ్య కేంద్రాల పరిసరాలు శుభ్రంగా ఉండాలని అన్నారు. బయో మెడికల్‌కు సంబంధించిన వ్యర్థాలను వేరు చేసి డస్ట్ బిన్‌లో వేయాలన్నారు. హాజరు పట్టికను, మెడికల్ లాబ్స్, మెడికల్ వ్యర్థాలను నిల్వ ఉంచే డస్ట్ బిన్‌లను పరిశీలించారు. నిల్వ చేసిన వ్యర్థాలను రోజులు తరబడి ఆరోగ్య కేంద్రాల వద్ద నిల్వ చేయరాదన్నారు. ఈ పర్యటనలో భాగంగా తొగరం స్వర్ణ గ్రామ కార్యాలయం సందర్శించారు. కార్యాలయం పరిసర ప్రాంతంలో పిచ్చిమొక్కలు, చెత్త, వ్యర్థాలను తొలగించడం, పరిసరాల శుభ్రత, పర్యావరణ పరిరక్షణ చర్యలలో ఆయన పాల్గొని సిబ్బందితో నిర్వహించారు. సిబ్బంది హాజరు పట్టికను, ఆఫీస్ రిజిస్టర్‌లను ఆయన పరిశీలించారు. అన్ని ప్రభుత్వ సంస్థలు శూన్య వ్యర్థాలు వేరు చేసి పర్యావరణహితం కోసం అడుగులు వేయాలని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి, ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ విధానం అవలంభించడం ద్వారా పర్యావరణ కోసం తోడ్పడవచ్చున్నారు. జిల్లా ఆరోగ్యశాఖ అధికారి కె.అనిత, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలు సందర్శించిన జిల్లా న్యాయమూర్తులు



పాతపట్నం, మార్చి 28 ప్రభాతవార్త : స్థానిక సబ్ జైలును శనివారం 3వ అదనపు జిల్లా జడ్జి వివేక్ ఆనంద్ శ్రీనివాస్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు, పాతపట్నం మండల న్యాయ సేవాధికార సంఘం చైర్‌పర్సన్ ఎం.రోషిణి సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు జైలులోని బ్యారక్లను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఆర్థిక స్తోమత లేక అడ్వకేట్‌ను నియమించుకోలేని ఖైదీలకు ప్రభుత్వం తరపున ఉచితంగా అడ్వకేట్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జైలులోని స్టోర్ రూమ్, వాష్ రూమ్‌లను తనిఖీ చేసి, ఖైదీలకు అందుతున్న కనీస వసతులపై ఆరా తీశారు. జైలు నిర్వహణకు సంబంధించిన రికార్డులను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. జైలు అడ్వకేట్ జి.ఫాల్గుణరావు, జైలు సూపరింటెండెంట్ సన్యాసిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కల్యాణం



సంతబొమ్మాళి, మార్చి 28 ప్రభాతవార్త: మండల కేంద్రం సంతబొమ్మాళిలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదపండితులు సుసరాపు వెంకట రమణ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం కమనీయంగా జరిగింది. శుక్రవారం నుంచి రామమందిరంలో నవమి ఉత్సవాలు కమిటీ సభ్యులు నిర్వహిస్తుండగా, పండితులు వేద వేదమంత్రాలతో కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. కళ్యాణం వీక్షించేందుకు భక్తులు వందల సంఖ్యలో తరలివచ్చారు. ఈ నవమి సందర్భంగా కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని నగిరిపెంట గ్రామంలోని రాములోరి గుడి వద్ద యజ్ఞహోమాలు ప్రత్యేక పూజలు కళ్యాణం కన్నుల పండుగ జరిగింది.

## 30న నారాయణవలస సంత వేలం పాట

కోటబొమ్మాళి, మార్చి 28 ప్రభాతవార్త: మండలం నారాయణవలస గురువారం వారపు సంత వేలం పాట ఈ నెల 30వ తేదీ సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహించ బడుతుందని ఎంపీడీఓ కె.పనేంద్రకుమార్ శనివారం తెలిపారు. 2026 ఏప్రిల్ 1 నుంచి 2027 మార్చి 31 వరకు సంతలో ఆశీలు వసూళ్లకు హక్కులు పొందేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు వేలంపాట నిర్వహించటం జరుగుతుందని ఆశక్తి గల వారు పాటలో పాల్గొనాలని ఆయన సూచించారు.

## పలు అభివృద్ధి పనుల కోసం మంత్రులను కలిసిన ఎమ్మెల్యే



పాతపట్నం, మార్చి 28, ప్రభాతవార్త: నియోజక వర్గ సర్వతోముఖాభివృద్ధికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం రాష్ట్ర సచివాలయంలో పలువురు మంత్రులను కలిసి కీలక విన్నపాలు చేశారు. రవాణా, క్రీడలు, రహదారుల అభివృద్ధిపై ఆయన ప్రత్యేకంగా దృష్టిసారించారు. రాష్ట్ర మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్యే కలిసి నియోజకవర్గంలోని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. పాతపట్నం మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియం మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో గల ఆర్టీసీ బస్టాండ్‌లను ఆధునీకరించి, ప్రయా ణికులకు మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పాతపట్నం నుండి రాష్ట్ర రాజధాని అమరా వతి, విజయవాడ , హైదరాబాద్ నగరాలకు కొత్త ఆర్టీసీ సర్వీసులను ప్రారంభించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### రహదారుల విస్తరణపై మంత్రికి వినతి

నియోజకవర్గ పరిధిలోని రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే గోవిందరావు కలిశారు. పాతపట్నం – తెంబూరు రహదారి, పాతపట్నం – మెలియాపుట్టి రహదారి, కమలమ్మ కొట్టు జంక్షన్ నుండి సీది, గంగుపేట, రుగడ మీదుగా మాతల వరకు, అలాగే కొత్తూరు మండలం అలికాం బత్తిలి రోడ్డు నుండి నివగాం వరకు రహదారి విస్తరణ చేపట్టాలని కోరారు. ఈ రహదారుల విస్తరణ వల్ల ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం అవుతాయని ఎమ్మెల్యే వివరించగా మంత్రి సానుకూలత వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. అనంతరం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో ఎమ్మెల్యే గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉభయ నియోజకవర్గాల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై వారు స్నేహపూర్వకంగా చర్చించుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేస్తున్న ఈ కృషిపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వ్యవసాయ యంత్రాలు పరిశీలించిన పీవో



సీతంపేట, మార్చి 28, ప్రభాతవార్త: ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన రైతులకు సబ్సిడీపై పంపిణీ చేయనున్న వ్యవసాయ యంత్రాలను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవర్ స్వప్నిల్ శనివారం పరిశీలించారు. తూర్పువలసలోని హెచ్ఎన్‌టిసి ఉద్యాన వనంలో ఉన్న యంత్రాలను పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీఏ టు టీఎస్సీ క్రింద కొనుగోలు చేసిన పవర్ టిల్లర్లు, ఆయిల్ ఇంజిన్లు, పవర్ వీడర్లు వంటి వ్యవసాయ పరికరాల వినియోగాన్ని సక్రమంగా రైతులు వినియోగించుకోవాలని అన్నారు. పసుపు సమగ్ర అభివృద్ధి కార్యక్రమం కింద పసుపు బాయిలర్లు, పసుపు మినీ పాలిషర్లు వంటి పరికరాల పనితీరును పరిశీలించారు. అదనంగా, ఎంఐడిహెచ్ పథకం కింద మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్ల పంపిణీ, వినియోగంపై కూడా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు. ప్రాజెక్టు ఉద్యానవనాల అధికారి వెంకట గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త

## మగువకు రక్షణ లేదు.. మమతకు విలువ లేదు : రెడ్డి శాంతి




పాతపట్నం, మార్చి 28 ప్రభాతవార్త: ప్రస్తుత తెదేపా కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళా సాధికారత ప్రశ్నార్థకంగా మారిందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత వైఎస్ జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు అందిన గౌరవం, ఆర్థిక భరోసా నేడు కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త పింఛన్ల ఊసే లేకుండా పోయిందని, ప్రతి పంచాయతీలో సుమారు 30 నుండి 40 మంది అర్హులైన వితంతు మహిళలు పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారని, వారి పరిస్థితి ఏమిటో ఈ ప్రభుత్వానికి పట్టదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలు మహిళలను లక్షాధికారులుగా మార్చాయని, కానీ నేడు ఆ పథకాల అమలు సక్రమంగా లేక మహిళలు మళ్లీ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. మహిళా సాధికారతను కూటమి ప్రభుత్వం పూర్తిగా కూల్చివేసిందని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో మహిళలకే అగ్రతాంబూ లం దక్కిందని ఆమె గుర్తు చేశారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, వివోఏల వేతనాలను పెంచి వారికి అండగా నిలిచారని, కానీ నేడు క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళా ఉద్యోగులకు కనీస భరోసా కరు వైందన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి మహిళకు నెలకు 15 వందలు ఇస్తామని 'మహాశక్తి' పథకం కింద ఆర్భాటంగా హామీ ఇచ్చిన చంద్రబాబు, అధికారం చేపట్టి నెలలు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. లబ్ధిదారుల ఎంపిక పేరుతో కాలయాపన చేస్తూ నిధుల విడుదలపై ప్రక్రియను ఇంకా పట్టాలెక్కించకపోవడం మహిళలను వంచించడమేనని పేర్కొన్నారు. స్త్రీ నిధి రుణాల మం జూరులో జరుగుతున్న జాప్యం వల్ల లక్షలాది మంది మహిళలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని, పొదుపు సంఘాల వ్యవస్థే కుప్పకూలే ప్రమాదం ఉందని రెడ్డి శాంతి హెచ్చరించారు.

## మూలపేట పోర్టును త్వరగా పూర్తిచేయండి



కవిటి, మార్చి 28, ప్రభాతవార్త : మూలపేట పోర్టు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 30న నిర్వహించనున్న కార్యక్రమానికి ప్రజలు భారీగా హాజరుకావాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైసిపి సమన్వయకర్త శ్యామ్ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపుట్టుగలో జరిగిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ, వైసిపి హయాంలో 70 శాతం పూర్తయిన పోర్టును ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పోర్టు ఏర్పాటుతో పరిశ్రమలు పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు, రైతులకు మార్కెట్ సదుపాయాలు మెరుగవుతాయని తెలిపారు. కార్యక్రమ విజయానికి ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు.

## అంబేడ్కర్ గురుకులం ఆకస్మిక తనిఖీ



కంచిలి, మార్చి 28, ప్రభాతవార్త : శ్రీకాకుళం జిల్లా డీసీఓ యశోద లక్ష్మి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం కంచిలి అకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులు భోజనాలు, చదువు, పబ్లిక్ పరీక్షలు, నూతనంగా నిర్మిస్తున్న భవనాలు పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. అలాగే విద్యార్థులకు విలువైన సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయు లకు నాణ్యమైన విద్యను అందించాలని ముఖ్యంగా ఇంగ్లీషులో ఎక్కువగా బోధన ఇంకా ఎక్కువగా జరగాలని సూచనలు చేశారు.

## ఘనంగా సీతారామాంజనేయ ఆలయ వార్షికోత్సవం

కోటబొమ్మాళి, మార్చి 28, ప్రభాతవార్త: సారవకోట మండలం మదనాపురం గ్రామంలో వేంచేసియున్న సీతారామాంజనేయ స్వామి ఆలయ 20వ వార్షికోత్సవం శుక్రవారం నుండి ఘనంగా ప్రారంభమైనట్లు ఆ పంచాయతీ మాజీ సర్పంచి మరియు ఆలయ ధర్మకర్త కొనారి సింహాచలంరెయ్యమ్మ దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుండి ఆదివారం వరకు మూడు రోజులు పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పరిసర గ్రామాలైన కొత్తపల్లి, సరియాపల్లి, దంత, చంద్రయ్యపేట తదితర గ్రామాలకు చెందిన వందలాదిమంది భక్తులు శనివారం స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ధారలపాడులో క్రికెట్ టోర్నీ



సీతంపేట, మార్చి 28 ప్రభాతవార్త : ధారపాడులో శ్రీ జనారెల్లమ్మ తల్లి క్రికెట్ టోర్నమెంట్‌ను దోనుబాయి ఎస్సై ఎన్.శంకరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన ప్రాంత యువకులలో క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహించడం శుభ ప్రధమని అలాగే యువత మత్తు పదార్థాలకు, మద్యానికి అలవాటు పడకుండా క్రీడల వైపు దృష్టి మరల్చడం సంతోషకరమని స్పష్టం చేశారు. సర్పంచ్ సుందరమ్మ, హిమరక పవన్. సోమినాయుడు, సుబ్బారావు, మన్మధరావు, తదితరులు పాల్గొన్నారు.

## సముద్రపు ఒడ్డున చెత్త తొలగింపు



సంతబొమ్మాళి, మార్చి 28 ప్రభాతవార్త: గెద్దలపాడు ప్రభు త్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, శనివారం సముద్రపు ఒడ్డున ఉన్న వ్యర్థాలను తొలగించే చర్యలు చేపట్టారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా పాఠశాలకు చెందిన బయాలజీ టీచర్ కూస వెంకటరమణ ఆధ్వర్యంలో పరిసరాలు పరిశుభ్రత, పర్యావరణ రక్షణపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వలన భూమి పొరలలో గ్యాప్ వచ్చి భూకంపాలు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. ఉపాధ్యాయులు సారద్యంలో విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

29vzm15:29vzm15.qxd 28-03-2026 21:39 Page 1



## బాధిత కుటుంబాలకు జడ్పీ చైర్మన్ పరామర్శ



మెరకముడుదాం, మార్చి 28, ప్రభాతవార్త : ఉత్తరావల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తల చట్ల నారాయణరావు, టీడీపి సీనియర్ నాయకులు మండల చంటి ఇటీవల మరణించిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యుల ను విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజవర్గం సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పరామర్శించారు. ఈ సందర్భంగా వారి స్వగ్రామాలకు వెళ్లిన శ్రీనివాసరావు మరణించిన నాయకుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, తమ ప్రగాఢ సాను భూతిని తెలియజేయడమే కాకుండా, పార్టీపరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ డీసీఎం ఎస్ చైర్మన్ సిరివూరి వెంకటరమణ రాజు (పెద్ద బాబు) ఎంపీపీ ప్రతినిధి వేణు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు కోట్ల వెంకట్రావు ఉత్తరావల్లి హరి పప్పల కృష్ణమూర్తి మండల వెంకన్నవల్లి రెడ్డి లక్ష్మణ్, కుచ్చర్లపాటి శివరామకృష్ణ ప్రసాద్ (రాము) ఇతరముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు



విజయనగరం, మార్చి 28, ప్రభాతవార్త : జిల్లా రామ్ చరణ్ యువశక్తి, జనసేన పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. బాలాజీ జంక్షన్( జొన్నగుడ్డి) వద్ద సుఖీభవ హాస్పటల్ ఆవరణలో రాంచరణ్ యువశక్తి టీం ప్రతినిధులు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్ప ర్సన్ శ్రీమతి పాలవలస యశస్వి , జనసేన నేత గురాన అయ్యలురాధిక దంపతులు విచ్చేసి మెగా అభిమానులు, జనసేన నాయకుల సమక్షములో కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం రక్తదాతలకు మెమొంటోలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాలవలస యశస్వి , గురాన అయ్యలు మీడియాతో మాట్లాడుతూ మన దేశంలోనే కాదు ఇతర దేశాల్లోనూ రామ్ చరణ్ కు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్నారు. మెగాస్టార్ తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ప్పటికీ.. తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్నారన్నారు. సినిమా సినిమాకు వేరియేషన్స్ చూపిస్తూ నటుడిగా దూసుకుపోతున్నారన్నారు. గ్లోబల్‌స్టార్‌గా ఎదిగినా తన అంకితభావం, వినయం మారలేదన్నారు... సేవ రంగంలో కూడా తండ్రి ని ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు అధికంగా నిర్వహిస్తున్నారన్నారు. రామ్‌చరణ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ప్రార్థించారు. మెగా ఫ్యామిలీ ఆశయ సాధనలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జిల్లా రామ్ చరణ్ యువశక్తి టీం సభ్యుల సేవలను కొనియాడారు. విశేష సంఖ్యలో మెగా ఫ్యామిలీ అభిమానులు, జనసేన నాయకులు, వీరమహిళలు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మజ్జిగ కేంద్రం ప్రారంభించిన కలగర్ల చిన్న



పాచిపెంట, మార్చి 28, ప్రభాతవార్త : వేసవి కాలం ప్రారంభం కావడంతో సూర్యోదయం నుండి ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కపోతలు ప్రజలు గురవుతున్న తరుణంలో మండల కేంద్రమైన పాచిపెంటలో మండల కార్పెంటర్ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కలగర్ల చిన్న ఆధ్వర్యంలో పాచిపెంట రచ్చబండ ఆవరణలో మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పాచిపెంట గ్రామము మండల కేంద్రం కావడంతో అనేక అవసరాల నిమిత్తము మండలంలో గల వివిధ గ్రామాల నుండి ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో మధ్యాహ్నం సమయ ములో రచ్చబండ సెంటర్లో సేద తీర్చుకునేందుకు పలువురు నిరీక్షిస్తుంటారు. వారికి దాహం తీర్చడానికి మజ్జిగ కేంద్రం ఎంతో దోహద పడుతుందని ఆయన అన్నారు. అదే విధంగా కార్పెంటర్స్ డే సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో తలుపులు కిటికీలు మరమ్మతులకు గురైన కార్యాలయాల్లో ఉచితంగా, తమ కార్పెంటర్లు మరమ్మత్తులుచేపట్టడం ఆనవాయితీ ఆయన అన్నారు . కార్యక్రమంలో శ్రీరాములు , సంతు పలువురు కార్పెంటర్ పాల్గొన్నారు.

## బొబ్బిలి ఆర్డీవో అధ్యక్షతన సమీక్ష



బొబ్బిలి/ విజయనగరం, మార్చి 28: ప్రభాతవార్త: బొబ్బిలిలో ఆర్డీఓ డివిజనల్ స్థాయి వైద్యాధికా రులతో కలిసి P.C. P.N.D.T. చట్టం అమలుపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో చేపట్టవలసిన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కె. రామ్మోహన రావు మాట్లాడుతూ, సమాజంలో ఇంకా కొనసాగుతున్న పురుష సంతాన ప్రాధాన్యత, ఆడపిల్లల పట్ల వివక్షత, మూఢనమ్మకాలు వంటి కారణాల వల్ల గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు ప్రయత్నాలు జరగడం, తద్వారా ఆడ శిశువుల గర్భస్రావాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 06 సంవత్సరాల బాలికల లింగ నిష్పత్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం1994ను కఠినంగా అమలు చేస్తోందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ప్రచారం చేయడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వైద్యాధికారి చట్టం అమలులో బాధ్యతగా వ్యవహరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే గుర్తించి నివేదించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారి బొబ్బిలి, డా. సంతోషి కుమారి, డా. సంధ్య (చిన్నపిల్లల వైద్య నిపుణులు), పోలీస్ శాఖ నుండి సీఐ బొబ్బిలి, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, డెమో విభాగం నుండి వి. చిన్నతల్లి, హెచ్ఈ చాముండేశ్వరి, మానిటరింగ్ కన్సల్టెంట్ పవన్ ఆశిష్, తదితరులు పాల్గొన్నారు.

## జేసీబీతో తుప్పలు తొలగింపు



రామభద్రపురం, మార్చి 28, ప్రభాత వార్త : చింతల రామభద్రపురం నుంచి ఇట్లా మామిడిపల్లి రహదారి ఇరువైపులా తుప్పలను జెసిబితో తొలగించారు. తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో కిలోమీటర్లు పొడవున జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. దీంతో రోడ్డు వెడల్పుగా మారడంతో ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చింతల రామకృష్ణ మాట్లాడుతూ రహదారి ఇరువైపులా తుప్పలు పేరుకుపోవడంతో రోడ్డు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదాలు నివారించేందుకు జెసిబితో రోడ్డు ఇరువైపులా తుప్పలు తొలగించి పరిశుభ్రతతో పరిశుభ్రత పనులు చేపట్టడం జరిగిందన్నారు.

## ఆలయ నిర్మాణానికి వితరణ



చీపురుపల్లి, మార్చి 28, ప్రభాత వార్త : పూర్వస గ్రామంలో నిర్మాణం జరుగుతున్న శివ కోవెల నిర్మాణానికి పలువురు దాతలు శనివారం నాడు వితరణగా నగదును అందజేశారు. గరివిడి మండలం కాపు సంబరం పంచాయతీకి సంబంధించిన గొర్లిపేట, దొడ్లపేట ,గ్రామ ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి గ్రామాల్లో విరాళాలు సేకరించి 10470/రూపాయలు శనివారం నాడు ఆలయ కమిటీ నిర్వహణ కమిటీకి అందజేశారు. చిన్న గ్రామాలు అయినప్పటికీ వారు అందజేసిన ఈగొప్ప సహాయం ఎంతో ఆనందాన్ని కలిగించింది అని ఆలయ కమిటీ సభ్యులు జమ్ము అప్పలనాయుడు, సిరియాల శ్రీను, కంది దుర్గారావు, సారిక త్రినాథ్, కంది సూర్యనారాయణ, కంది నూకరాజు, నిన త్రినాథ్, కంది పాపి నాయుడు, వాళ్లే సూర్యారావు, తదితరులు, దాతల ఔన్నత్యాన్ని కొనియాడారు.

## ఆర్టీసీని విలీనం చేసిన తర్వాత కొత్త సమస్యలు : పాలిశెట్టి



సాలూరు, మార్చి 28, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ కార్పొరేషన్‌ని రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేయడంతో ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు కొత్త సమస్యలు వచ్చాయని ఏపీజేఏసీ సెక్రటరీ జనరల్ రాష్ట్ర అధ్యక్షులు పొలిశెట్టి. దామోధర రావు స్పష్టం చేసారు. శనివారం ఉదయం ఏపి పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన దామోధర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే యూనియన్ జెండా ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ రిటర్మెంట్ అయిన రోజే వారికి ఆర్టీసీ ద్వారా రావలసిన బకాయిలు పూర్తిగా సెటిల్మెంట్ చేసే వారన్నారు. కానీ ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన తర్వాత చాలా సమస్యలు వచ్చేయన్నారు. అలాగే ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని అందువల్లనే ఉద్యమం బాట పట్టవలసిన ఆవశ్యకత ఏర్పడింది అన్నారు. అంతేకాకుండా ప్రతి మూడేళ్ళకు రాష్ట్ర మహాసభలలో భవిష్యత్తు కార్యాచరణకు కోసం ఏప్రిల్ 15 న సభలు జరుగుతాయని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సయ్య, భానుమూర్తి సుందర్రావు, కృష్ణమూర్తి, అరుణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాల పునర్విభజన.. ఆనందోత్సవాల్లో పార్టీల నేతలు



శృంగవరపుకోట, మార్చి 28, ప్రభాతవార్త : రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమం దాదాపు ఖరారైనట్లేనని తెలుస్తుంది. ఇందుకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నేరుగా దీనిపై స్పష్టత ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా అవి 263 స్థానాలకు పెరిగే అవకాశం ఉంది. ఎంపీ స్థా నాలు కూడా పెరగనున్నాయి. ఇక విజయనగరం జిల్లాలో కొత్తగా ఒక ఎంపీ స్థానం కొత్తగా ఏర్పడనున్నట్లు తెలుస్తుంది. ఇక ఎస్.కోట నియోజకవర్గం విషయానికొస్తే 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభా సుమారు మూడు లక్షల 75వేలు ఉన్నట్లు సమాచారం. అలాగే దాదాపు రెండు లక్షల ఇరవై వేలకు పైగా ఓటర్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక నియోజకవర్గంలో ఎస్.కోటతో పాటు జామి, లకవరపుకోట, వేపాడ, కొత్తవలస కలిపి మొత్తం ఐదు మండలాలు ఉన్నాయి. ఇక ఈవిషయం పక్కన పెడితే ఒకవేళ పునర్విభజనలో కొత్తగా నియోజకవర్గాలు ఏర్పడితే ఎస్.కోట నియోజకవర్గం రెండుగా చీలే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న ఎస్.కోట నియోజకవర్గంతో పాటు కొత్తగా కొత్తవలస నియోజకవర్గం ఏర్పడే అవకాశం ఉన్నట్లు విశ్లేషకు లు భావిస్తున్నారు. అలా జరిగితే ఇక ఎస్.కోట, జామి, వేపాడ మూడు మండలాలు కలిపి ఎస్.కోట నియోజకవర్గం గాను అలాగే కొత్తవలస, లకవరపుకోటతో పాటు గతంలో ఉత్తరాపల్లి నియోజకవర్గం ఉన్నప్పుడు కోటపాడు మండలం కూడా అప్పుడు అందులోనే ఉంది. మరి కోటపాడు మండలం లేదా కొత్తవలస శివారు ప్రాంతంలో ప్రస్తుతం మాడుగుల నియోజకవర్గంలో ఉన్న ఆనందపురం మండలం ఈరెండు మండలాల్లో ఏదో ఒకటి కలుపుకుని మొత్తం మూడు మండలాలతో కొత్తవలస నియోజకవర్గాన్ని ఏర్పాటు చేస్తారో అనేది చూడాలి. ఏది ఏమైనా నియోజకవర్గాల పునర్విభజనలో నియోజకవర్గంలో ఎలాంటి మార్పులు చేర్పులు చోటుచేసుకుంటాయో లేదో వేచి చూడాల్సిందే.

## మెరకముడిదాంలో స్వర్ణ ఆంధ్ర .. స్వచ్ఛ ఆంధ్ర



మెరకముడిదాం, మార్చి 28, ప్రభాతవార్త : మండల కేంద్రంలో శనివారం "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిడిఓ జి. బాస్కరరావు పాల్గొన్నారు ఈసందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తడి, పొడి, ప్రమాద కర వ్యర్థాలను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని ప్లాస్టిక్ రహిత క్యాంపస్ మరియు పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయాలు ప్రోత్సహించాలి కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీలలో జీరో వెస్ట్ డ్రైవ్స్ నిర్వహించాలన్నారు. పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయాలు ఉపయోగించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తగ్గించడానికి కృషిచేయాలని తెలిపారు. గ్రామంలో అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం 3 ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణులు, పిల్లలకు అందిస్తున్న పాలు, గుడ్లు రికార్డులను పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టిక ఆహార వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఏఓ సుధాకర్ పట్నాయక్, పంచాయతీ విస్తరణాధికారి చందక శ్రీరాములు నాయుడు, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం ఏఈ బి.శివబాబు, పంచాయతీ కార్యదర్శి అరుణ, దేవుడు, తదితరులు పాల్గొన్నారు.

## గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్‌గా ధనలక్ష్మి బాధ్యతలు



గరివిడి, మార్చి28, ప్రభాతవార్త : గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్‌గా డాక్టర్ ఎన్. ధనలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి పశువైద్య కళాశాల లో క్లినికల్ హెడ్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె పదో న్నతి పై గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్‌గా బాధ్యతలు చేపట్టారు. కాగా ఇక్కడ మూడేళ్ళుగా అసోసియేట్ డీన్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ మక్కేన శ్రీను గన్నవరం ఎన్టీఆర్ పశువైద్య కళాశాల క్లినికల్ హెడ్‌గా బదిలీ పై వెళ్లారు. బదిలీపై గన్నవరం వెళ్లిన డాక్టర్ మక్కేన శ్రీనుకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. నూతనంగా అసోసియేట్ డీన్‌గా బాధ్యతలు చేపట్టిన ధనలక్ష్మికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన నూతన అసోసియేట్ డీన్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. విద్యలో ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేస్తానన్నారు. వీడ్కోలు, స్వాగత అధ్యాపక సంఘ అధ్యక్షులు డాక్టర్ వైఆర్ అంబేద్కర్, టెక్నికల్ అధికారి డాక్టర్ మురళిధర్, సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.ప్రసాద రావు, డాక్టర్ జ్యోతి శ్రీ ,ప్రభృతులు పాల్గొన్నారు.

## అమరావతే శాశ్వత రాజధాని : జనసేన



విజయనగరం, మార్చి 28, ప్రభాతవార్త : శాశ్వత రాజధాని అమరావతే అనే తీర్మానానికి చట్టబద్ధత కల్పించడం అభినందనీయమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి రాజధాని విషయంలో కొనసాగుతున్న అస్పష్టతను శాశ్వతంగా తొలగించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమన్నారు. రాజధాని బిల్లుపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. ఏప్రిల్ 1వ తేదీన కేంద్ర క్యాబినెట్ ఈ బిల్లుకు ఆమోదం తెలిపే అవకాశం ఉందని, అనంతరం ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వివరించారు. ఇకపై రాజధాని అమరావతికి ఇబ్బందులు ఉండవన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని దుయ్యబట్టారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు అమరావతికి సహకరిస్తామని చెప్పిన జగన్.. మాట మార్చారని ఆరోపించారు. ఇప్పటికైనా అమరావతిపై వైసీపీ వైఖరి మార్చుకోవాల్సి నఅవసరం వుందన్నారు. రాజధాని అమరావతిని శాశ్వతంగా గుర్తించడానికి పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీలు కూడా బిల్లు కి మద్దతు ఇవ్వాలని కోరారు.

## ప్రజా సేవ దేవుడు ఇచ్చిన వరం



చీపురుపల్లి, మార్చి 28, ప్రభాత వార్త : ప్రజా సేవ దేవుడు ఇచ్చిన వరం అని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. చీపురు పల్లి మండలంలో 19 మంది సర్పంచుల ఏప్రిల్ రెండవ తేదీ నుండి ఐదు సంవత్సరాల పదవీ కాలము పూర్తయిన సందర్భంగా శనివారము చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్‌పిపి ఇప్పిలి వెంకట నరసమ్మ, అనంతం, ఆధ్వర్యంలో మండలంలో 19 మంది సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవ అనేది దేవుడిచ్చిన వరము గ్రామాల్లో సర్పంచ్ పదవులు పార్టీ పరంగా కాదు వ్యక్తిగతంగా గ్రామ ప్రజలకు చేసిన సేవలను బట్టి దేవుని ఆశీస్సులతో ప్రజల దీవెనలతో దక్కుతుందని అన్నారు. గ్రామాల్లో సర్పంచులు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలి గ్రామాల్లో ఉన్న ప్రజలకు చిన్న సమస్య అయినా పెద్ద సమస్య అయినా ముందుగా సర్పంచ్ కే తెలియజేస్తారు కాబట్టి గ్రామ సర్పంచులకు అత్యున్నతమైన పేరు ప్రఖ్యాతలు కలిగిఉంటారని అన్నారు. ఈ ముగిసిన ఐదు సంవత్సరాలు మీకున్న అధికారంతో కాలువలు సిసి రోడ్లు , త్రాగునీటి సమస్యలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసారని అభినందించారు. రానున్న ఎన్నికల్లో మీరు చేసిన సేవలే మళ్లి మిమ్మల్ని సర్పంచులు గా ఎన్నిక అవుతారని అన్నారు. ఈ సందర్భంగా పదవి కాలము పూర్తి అయిన సర్పంచులు వారి గ్రామాల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కోసం వివరించారు, కార్యక్రమంలో జెడ్పిటీసీ వలిరెడ్డి శిరీష ,వైస్ ఎమ్ పి పి పతివాడ లక్ష్మి, వైకాపా జిల్లా ప్రచార అధ్యక్షులు నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు ,బెల్లాన వంశీకృష్ణ కరిమజ్జి శ్రీనివాసరావు, పతివాడ రాజారావు, ఎమ్ పి డి ఒ, సురేష్ చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి ,కో ఆప్షన్ నెంబర్ ముజకీరు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడో రైల్వే లైనుకు భూ పరిశీలన



చీపురుపల్లి, మార్చి 28 , ప్రభాతవార్త రైల్వే శాఖ ఆధ్వర్యంలో మూడవ రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియలో భాగంగా శనివారం నాడు చీపురుపల్లి మండల పరిధిలోని పురే వలస, చీపురుపల్లి , సుమిత్రాపురం గ్రామాలలో సంయుక్త పరిశీలన జరిపామని చీపురుపల్లి తాసిల్దార్ డి. ధర్మరాజు వివరించారు. రైల్వే శాఖ అధికారులు, గ్రామ సర్వేయర్, హార్టికల్చర్ అధికారి, రోడ్లు భవనాలు శాఖ అధికారులతో కలిసి శనివారం స్థల పరిశీలన జరిపారు. సంబంధిత గ్రామాలలో మూడవ రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన భూముల స్థితిగతులు, భూస్వాముల వివరాలు, పంటలు, చెట్లు, నిర్మాణాలు తదితర అంశాలను అధికారులు స్థలంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలపై అధికారుల మధ్య చర్చ నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం భూసేకరణ ప్రక్రియను కొనసాగించనున్నట్లు అధికారులుకి, గ్రామస్తులకు, రైతులకు ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ, రైల్వే, హార్టికల్చర్, అగ్రికల్చర్, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25



## సాలూరులో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర

సాలూరు, మార్చి 28, ప్రభాతవార్త : సాలూరు పట్టణ ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర కమీషనర్ టిటి రత్నకుమార్ ఆదేశాల మేరకు ప్రతీ మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆధ్ర (సాసా) 2026 శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బంది నిర్వహించారు. అలాగే జీరో వేస్ట్ లో భాగంగా వ్యర్థాలను తగ్గించడం చెత్త రహిత సంస్థల లక్ష్యంగా . ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలను పారిశుధ్య కార్మికులతో క్లీన్ చేయించారు. అలాగే ర్యాలీ చేపట్టి ఆరుబయట చెత్త పారవేయకుండా తడిపొడి చెత్తలను వేరు చేసి నిర్దేశిం చిన డస్ట్ బిన్‌లో వెయ్యాలని అవగాహన కల్పించారు. ఆర్టీసీ డీఎం పి.ఆచారి ఇంకా సచివాలయ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## బిన్నిడి గ్రామం ఆదర్శం : కలెక్టర్



కొమరాడ, మార్చి 28, ప్రభాత వార్త: మండలంలోని గుణద తిలేసు పంచాయతీ పరిధిలో గల మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్నప్పటికీ, ఐకమత్యంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్న బిన్నిడి గ్రామస్తుల కృషి మరెన్నో గ్రామాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి కొనియాడారు. గ్రామంలో వినూత్నంగా నిర్వహించిన ఖిగ్రామ ముస్తాబుఖి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సాధారణంగా పండుగలు, పెళ్లిళ్లకే పరిమితమయ్యే అలంకరణను, ఒక ఉత్సవంలా గ్రామమంతా నిర్వహించడం అభినందనీయమ అని అన్నారు. గత రెండు నెలలుగా గ్రామస్తులందరూ శ్రమించి, వీధులన్నీ శుభ్రం చేసుకుని, చెక్‌లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పూర్తి చేయడం వల్ల బిన్నిడి నేడు సుందరంగా తీర్చిదిద్దబడిందని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మలేరియా రహిత గ్రామంగా బిన్నిడి అవతరించడం గర్వకారణమన్నారు. రోడ్లకు ఇరువైపులా అందమైన మొక్కలు, భవిష్యత్తు ఆదాయం కోసం కొబ్బరి చెట్లు నాటడం గ్రామస్తుల దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. సహజసిద్ధమైన వెదురుతో కాంపౌండ్ వాల్స్ నిర్మించి గ్రామానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చారని, మారుమూల ప్రాంతంలో ఉన్నప్పటికీ, యువత భవిష్యత్తు కోసం పోటీ పరీక్షల పుస్తకాలతో కూడిన లైబ్రరీని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ లైబ్రరీ ద్వారా గ్రామం నుంచి ఎంతోమంది ఉన్నత ఉద్యోగస్థులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. గ్రామ యువత ఉపాధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ, మరియు అగ్నివీర్ వంటి ఉద్యోగాలకు దరఖాస్తు చేయించి, వారికి కావాల్సిన ఫిజికల్ మరియు రిటన్ టెస్ట్ శిక్షణను ప్రభుత్వం తరపున అందిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రధాన పంటైన జీడి మామిడి తోటలు కాలక్రమేణా దిగుబడి తగ్గిపోతున్నాయని, రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో "కటింగ్" మరియు "రెజువనేషన్" (పునరుజ్జీవనం) చేయడం ద్వారా తిరిగి అధిక ఆదాయాన్ని పొందవచ్చని కలెక్టర్ సూచించారు. ఒకటి రెండు ఏళ్లు దిగుబడి తగ్గినప్పటికీ, ఆ తర్వాత చెట్లు కొత్త శక్తితో మరిన్ని కాయలు కాస్తాయని ఆయన వివరించారు. ప్రతి గ్రామంలో రైతులకు సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా అగ్రికల్చర్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. ఈ గ్రామంలో సాయికిరణ్ అనే అసిస్టెంట్ అందుబాటులో ఉన్నారని, రైతులు తమ పొలాల్లో ఎలాంటి పంటలు వేయాలి, అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం ఎలా పొందాలి అనే విషయాలపై వారిని సంప్రదించి లబ్ధి పొందాలని కోరారు. అంతకుముందు గ్రామస్తుల సాంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, వాయిద్యాలను స్వయంగా వాయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ ఉదయ్ శేఖర్ పాత్రుడు, పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు, ఐటీడీఏ ఈఈ ఏ. మణిరాజ్, గ్రామ సర్పంచ్, ఇతర జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## మొక్కజొన్న పంట పరిశీలన



కొమరాడ, మార్చి 28, ప్రభాతవార్త: మండలంలో దళాయిపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మొక్కజొన్న పంట పొలాలను ఆయన స్వయంగా పరిశీలించి, రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. పంట పొలాల్లో మొక్కజొన్న మొక్కలు ఎండిపోయి, కంకులు ఆశించిన రీతిలో ఏర్పడకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. సాగులో ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంటలు పేలవంగా ఉండటానికి గల కారణాలను అధికారులతో చర్చించారు. పంటకు సంబంధించి సమస్యలు తలెత్తినప్పుడు వ్యవసాయ శాఖ అధికారులకు గానీ, రైతు సేవా కేంద్రం సహాయకులకు గానీ సమాచారం అందించారా అని కలెక్టర్ రైతులను ప్రశ్నించారు. విత్తనాల కొనుగోలుకు సంబంధించిన బిల్లులు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. దీనిపై రైతుల నుండి సరైన స్పందన లేకపోవడంతో, క్షేత్రస్థాయిలో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి వంశస్థులకు ఘన స్వాగతం



బొబ్బిలి, మార్చి 28, ప్రభాత వార్త : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి 8వ తరం వంశస్థులు శ్రీ వీర భద్ర స్వాములు వారి సతీమణికు బొబ్బిలి విశ్వబ్రాహ్మణ సంఘం ఘనంగా స్వాగతం పలికారు. శనివారం సాయం కాలం కడప నుంచి రాయగడ వెళ్తున్న వీరభద్ర స్వాములు దంపతులను బొబ్బిలి విశ్వబ్రాహ్మణ సంఘం వారు ఘనంగా స్వాగతించి శాలువతో సత్కరించారు వారి ఆశీర్వాదాలు పొందారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ముగడ వెంకటరమణ, అరటి కట్ల శ్రీనివాసరావు, త్రినాధరావు, బంగారు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థలంలో ఘనంగా శ్రీరామచంద్రుడికి పట్టాభిషేకం



నెల్లిమర్ల, మార్చి 28, ప్రభాత వార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీరామ చంద్రస్వామి వారికి శనివారం అర్చకులు ఘనంగా సామ్రాజ పట్టాభిషేకం నిర్వహించారు. శనివారం వేకుజామున ప్రాతః కళార్చన, బాలభోగం నిర్వహించిన అనంతరం గత తొమ్మిది రోజుల నుంచి అనగా ఉగాది నుంచి యాగశాలలో జరుగుతున్న సుందరకాండ, గాయత్రీ రామాయణం, సుదర్శన అష్టకము, సుదర్శన కవచం, హవనములకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆస్థాన మండపంలో స్వామివారిని శేష వాహనం చేసి పట్టాభిషేకం జరిపించారు. ఉగాది నుంచి జరుగుతున్న శ్రీమద్రామాయణం, సుందరకాండ పారాయణం, అనంతరం శనివారం రామాయణంలో శ్రీరామ పట్టాభిషేక ఘట్టాన్ని విన్నపం చేసి శ్రీరామచంద్ర స్వామి వారికి పంచామృతంలతో అభిషేకం. పట్టాభిషేకం జరిపించారు. పట్టాభిషేకం కార్యక్రమాన్ని ప్రముఖ వ్యాఖ్యాత డివి హయాగ్రీవాచార్యులు వివరించారు. ఈ కార్యక్రమాలు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ఖండవల్లి సాయి రామాచార్యులు, ఖండవల్లి కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, సుదర్శనం పవన్ కుమార్, రామ్ గోపాల్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో రుత్వికులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కోహ్లీ ఛేజింగ్ - ఆర్సిబి అదుర్స్



## ఇషాన్ కెప్టెన్ నాక్

సన్‌రైజర్స్ హైదరాబాద్ యంగెస్ట్ కెప్టెన్ ఇషాన్ కిషన్... ఐపీఎల్ 2026 ఆరంభ మ్యాచ్‌లో అదరగొట్టాడు. 29 పరుగులకే ముగ్గురు టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ(7), ట్రావిస్ హెడ్(11), నితీష్ కుమార్ రెడ్డి(1) పెవిలియన్ చేరారు. 5 ఓవర్లు ముగిశాయి. స్కోరు బోర్డుపై పట్టుమని 33 పరుగులు కూడా లేదు. దిక్కుతోచని స్థితిలో పడ్డ సన్‌రైజర్స్‌ను కెప్టెన్ నాక్ తో ఇషాన్(80) ముందుండి నడిపాడు. అభినందన్ సింగ్ వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్లో రెండు సిక్స్‌లు,ఓ ఫోర్‌తో పరుగుల ట్రాక్ లో పడ్డ ఇషాన్ కిషన్ ఇక వెనుదిరిగి చూడలేదు.

రొమారియో షెఫర్డ్ ఓవర్లో మూడు బౌండరీలతో 16 రన్స్, సుయాంష్ శర్మ ఓవర్లో మూడు బౌండరీలు, కృణాల్ పాండే ఓవర్లో రెండు సిక్స్‌లతో ఇషాన్ హోరెత్తించాడు. హెన్రిక్ క్లాసెన్(22 బంతుల్లో 31 రన్స్) అండగా నాలుగో వికెట్‌కు వేగంగా 97 రన్స్ సాధించి సన్ రైజర్స్‌ను ఇషాన్ ఆదుకున్నాడు. క్లాసెన్ అవుటైనా ఇషాన్ అదే దూకుడుతో బ్యాటింగ్ కొనసాగించాడు. 150 మార్కు దాటించాడు. ఇషాన్ అవుటయ్యే టప్పటికి 29/3 నుంచి సన్ రైజర్స్ స్కోరు 155/6కు చేరింది. ఈ క్రమంలో 8 బౌండరీలు, 4 సిక్స్‌లతో 38 బంతుల్లోనే 80 పరుగుల ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్‌తో సన్‌రైజర్స్ 200 మార్కు అందుకుంది. కెప్టెన్‌గా సన్‌రైజర్స్‌కు తొలి మ్యాచ్‌లోనే అత్యధిక స్కోరు అందించాడు.

### మెరుపులు మెరిపించిన అనికేత్ : సన్ రైజర్స్ హైదరాబాద్ 201/9

మధ్యప్రదేశ్‌కు చెందిన యంగ్ టాలెంట్ అనికేత్ ఆర్సీబీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ముఖ్యంగా షెఫర్డ్‌ను టార్గెట్‌గా చేసుకున్నాడు. 17వ ఓవర్లో షెఫర్డ్ బంతిని మిడ్ వికెట్ మీదుగా భారీ సిక్స్ బాదిన అనికేత్ అదే ఊపులో 19వ ఓవర్లోనూ షెఫర్డ్ బంతులపై సిక్స్, ఫోర్, సిక్స్ సాధించాడు. ఒకటి లాంగ్‌ఆన్ మీదుగా సిక్స్, ఆ తర్వాత బ్యాక్‌వర్డ్ పాయింట్ బౌండరీ, మూడో బంతికి సైట్ స్క్రీన్ పైనుంచి భారీ సిక్స్ బాదాడు. ఆ ఓవర్లో అనికేత్ 19 పరుగులు సాధించాడు. మొత్తంగా 18 బంతుల్లోనే 43రన్స్‌తో ఆర్సీబీ స్కోరు 201 కు చేర్చాడు. డేవిడ్ పేన్ 6, ఉనద్కత్ 4 పరుగులతో అజేయంగా నిలిచారు. ఆర్సీబీ బౌలర్లలో డఫీ, రొమారియో షెపర్డ్ చెరో 3 వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, సుయాశ్ శర్మ తలో వికెట్ తీశారు.

**ఐపీఎల్ 2026లో డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ బోణీ కొట్టింది. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన ప్రారంభ మ్యాచ్‌లోనే 6 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విధించిన 202 పరుగుల లక్ష్యాన్ని 15.4 ఓవర్లలోనే ఛేధించింది. విరాట్ కోహ్లీ చివరి వరకు నిలబడి జట్టును విజయతీరాలకు చేర్చాడు.**





### డఫీ సూపర్ బౌలింగ్ : గ్రాండ్‌గా ఐపీఎల్ ఎంట్రీ

న్యూజిలాండ్ స్పీడ్ స్టార్ జాకబ్ డఫీ... ఐపీఎల్ కెరీర్‌ను ఘనంగా ఆరంభించాడు. ఆర్సీబీ తరపున అరంగేట్ర మ్యాచ్‌లోనే మూడు వికెట్లతో అదరగొట్టాడు. పదునైన బంతులతో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లను డఫీ బెంబేలెత్తించాడు. అభిషేక్ శర్మ , ట్రావిస్ హెడ్, నితీశ్ కుమార్ రెడ్డి వంటి కీలక ఆటగాళ్లను అవుట్ చేసి ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. ఒకే ఓవర్లో అభిషేక్, హెడ్‌లను పెవిలియన్ పంపాడు. మొత్తంగా డఫీ 4 ఓవర్ల కోటాలో కేవలం 22 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. గతేడాది డిసెంబర్‌లో జరిగిన మినీ వేలంలో 2 కోట్ల బేస్‌ప్రైస్‌కు ఆర్సీబీ సొంతం చేసుకుంది. ఆర్సీబీ యాజమాన్యం నమ్మకాన్ని డఫీ నిలబెట్టుకున్నాడు. జోష్ హాజిల్‌వుడ్, నువాన్ తుషారా లేని లోటును డఫీ భర్తీ చేశాడు.

### విజేతగా నిలిచిన ఎపి బధిర మహిళా క్రికెట్ జట్టు

**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ బధిర మహిళా క్రికెట్ జట్టు అద్భుతం చేసింది. ఏడో ఐడీసీఏ మహిళల టీ10 జాతీయ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకుంది. ఫైనల్‌లో ఢిల్లీని ఐదు పరుగుల తేడాతో ఆంధ్రప్రదేశ్ టీమ్ ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఏపీ 10 ఓవర్లకు 4 వికెట్లకు 73 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఢిల్లీ 68 పరుగులకే పరిమితమైంది. ఏపీ విజయంలో కీలక పాత్ర పోషించిన కాంతమ్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు వరించాయి. అంతర్జాతీయ డెఫ్ క్రికెట్ కౌన్సిల్, ఆసియా డెఫ్ క్రికెట్ సంఘం నుంచి ఐడీసీఏకి గుర్తింపు ఉంది.

### ఇంపాక్ట్ చూపించిన పడిక్కల్.. పవర్ ప్లేలో ఊచకోత

ఆర్సీబీ యువకెరటం దేవ్‌దత్ పడిక్కల్(61) ఐపీఎల్ ఆరంభ పోరులో కుమ్మేశాడు. జాకబ్ డఫీ స్థానంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన పడిక్కల్... సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లను ఊచకోత కోశాడు. ఫిలిప్ సాల్ట్(8)ను ఔట్ చేసి సంబురాల్లో మునిగిన హైదరాబాద్ జట్టును హడలెత్తిస్తూ సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడ్డాడు. పడిక్కల్ మెరుపులతో ఆర్సీబీ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 76 పరుగులు చేసింది. ఆ తర్వాత కూడా బౌలర్ ఎవరైనా సరే బంతి గమ్యం బౌండరీయే అన్నట్టుగా విధ్వంసం కొనసాగించాడు.హర్షల్ ఓవర్లో ఫోర్‌తో 21బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్న పడిక్కల్‌ను ఎట్టకేలకు హర్ష్ దూబే ఔట్ చేశాడు. అప్పటికే చేయాల్సిన నష్టం చేసి చేసేసి ఆర్సీబీ విజయానికి బాటలు వేశాడు.

ఛేజింగ్ కింగ్ విరాట్ కోహ్లీ.. లక్ష్య ఛేధనలో మరోసారి మెరిశాడు. 202 పరుగుల లక్ష్యాన్ని అలవోకగా నమిలిమింగేశాడు. ఫిల్ సాల్ట్(8) వికెట్ తొందరగానే క్రీజ్‌లో నిలబడ్డ విరాట్... తన ఫేవరేట్‌ చిన్నస్వామి స్టేడియంలో చూయించాడు. దేవదత్ పడిక్కల్‌తో రెండో వికెట్‌కు 101 రన్స్, కెప్టెన్ రజత్ పాటిదార్‌తో కలిసి మూడో వికెట్‌కు 53 రన్స్ జోడించాడు. ఇక హర్షల్ వేసిన 16వ ఓవర్ తొలి బంతిని లాంగ్ ఆన్ మీదుగా సిక్స్ గా మలిచిన కోహ్లీ... ఆ తరువాతి మూడు బంతుల్లో మూడు బౌండరీలు సాధించి విన్నింగ్ షాట్ ఆడాడు. 202 పరుగుల లక్ష్యాన్ని మరో 26 బంతులుండగానే 15.4 ఓవర్లలోనే ముగించి ఆర్సీబీకి గెలుపందించాడు. ఈ క్రమంలో కేవలం 38 బంతుల్లోనే అయిదు బౌండరీలు, మరో 5 సిక్స్‌లతో అజేయంగా 69 రన్స్ సాధించాడు.




## ముంబై తొలి గండం దాటేనా?

**ముంబై:** ఇండియన్ ప్రిమియర్ లీగ్-ఐపీఎల్‌లో మరో ఆసక్తికర పోరు నేడు జరగనుంది. 5సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్... సొంత మైదానం, సొంత ప్రేక్షకుల మధ్య కోల్‌కతానైట్‌రైడర్స్‌తో తలపడనుంది. వాంఖడే స్టేడియంలో రెండు మేటిజట్ల మధ్య జరిగే ఈ మ్యాచ్ పై ఉత్కంఠ నెలకొంది. భారీ హిట్లర్లు, విధ్వంసకర ప్లేయర్లు ఇరు జట్లలో ఉండడంతో భారీ స్కోర్లు ఖాయం.

ఐపీఎల్ 2025లో నిరాశాజనకంగా 8వ స్థానంతో సరిపెట్టుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్..తమ జట్టులో పలు మార్పులు చేసింది. ఇప్పుడు స్టార్ ఆటగాళ్లతో నిండిన ముంబై జట్టుపై నెగ్గి ఈ కొత్త సీజన్‌ను ఘనంగా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టు కుంది. అయితే కీలక ఆటగాళ్ల గాయాలు ఆ జట్టును ఆందోళన పరుస్తోంది. టీట్వంటీ ప్రపంచకప్‌లోపరుగులు పారించిన ఫిన్, టిమ్‌సీఫర్ట్ ఓపెనింగ్ జోడీ నుంచి ఫ్లయింగ్ స్టార్ట్స్ ఆశిస్తోంది. అత్యంత ఖరీదైన ప్లేయరైన ఆస్ట్రేలియన్ ఆల్‌రౌండర్ కామెరూ న్ గ్రీన్‌ను వ్యూహాత్మకంగా జట్టులోకి తీసుకుని బ్యాటింగ్, బౌలింగ్ లైనప్‌ను బలంగా మార్చుకుంది. అలాగే కెప్టెన్ అజంక్యా రహానే, రింకూ సింగ్, రమన్ దీప్ సింగ్‌లతో మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. పేసర్ ఉమ్రాన్ మాలిక్‌తో పాటు ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి బౌలింగ్ బాధ్యతలు చూస్తున్నారు.

మరోవైపు, ముంబై ఇండియన్స్ స్టార్ ప్లేయర్లతో హాట్ ఫేవరేట్ గా కనబడుతోంది. రోహిత్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్, నమన్‌ధీర్‌తో పాటు క్వింటన్ డికాక్‌తో ఏ జట్టుకు లేనంత పటిష్ట బ్యాటింగ్ ముంబై ఇండియన్స్‌కు సొంతం. ఇక సూపర్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, రూథర్‌ఫోర్డ్ అదనపు బలం. ట్రెంట్ బోల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా రూపంలో ప్రత్యర్థిని కట్టడిచేసే స్థాయిలో ముంబై ఇండియన్స్ బౌలింగ్ ఉంది. ఇక టీ20 ప్రపంచకప్‌లో జోరు చూసిన ఆల్‌రౌండర్లు విల్ జాక్స్, మిచెల్ శాంట్నర్... ఇంకా జట్టులో చేరకపోవడం లోటుగా మారింది.

ముంబై ఇండియన్స్ చివరిసారిగా 2012లో ఐపీఎల్ సీజన్‌లోని మొదటి మ్యాచ్‌లో విజయం సాధించింది. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ జట్టు సీజన్ లో ఆడిన తొలి మ్యాచ్‌లో విజయం సాధించలేదు. ఈసారి ఎలాగైనా గెలిచి తొలి మ్యాచ్ గండం సెంటిమెంట్‌ను బ్రేక్ చేయాలని ముంబై భావిస్తోంది.

ఇరు జట్లు ముఖాముఖీగా ఐపీఎల్‌లో 35 సార్లు తలపడగా ముంబై ఇండియన్స్ 24 మ్యాచ్‌ల్లో నెగ్గి పైచేయిగా ఉంది. కేకేఆర్ జట్టు 11 మ్యాచ్‌లు గెలుపొందింది. చివరిసారి తలపడినపుడు సొంతగడ్డపై ముంబై ఇండియన్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం అందుకుంది. ఇరు జట్ల కోల్‌కతా నైట్ రైడర్స్ 2019లో ఈడెన్ గార్డెన్స్‌లో చేసిన 232 పరుగులే అత్యధిక స్కోరు. రోహిత్ శర్మ... కోల్‌కతాపై ఈడెన్‌లో 109 రన్స్ నాటౌట్ అత్యధిక స్కోరు కాగా, అతను 29 మ్యాచ్‌ల్లో 967 రన్స్ సాధించాడు. 35 సిక్స్‌లు బాదాడు. అలాగే ఏడు హాఫ్ సెంచరీలు నమోదుచేశాడు.

**ముంబై ఇండియన్స్ జట్టు(అంచనా):** రోహిత్ శర్మ, క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), నమన్‌ధీర్, రూథర్‌ఫోర్డ్, దీపక్ చాహర్, గాంజన్‌ఫర్, ట్రెంట్ బోల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా; **ఇంపాక్ట్ ప్లేయర్:** శార్దూల్ ఠాకూర్/ అశ్వనీ కుమార్/ మయాంక్ మర్కండే

**కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు(అంచనా):** ఫిన్ అల్లెన్, టిమ్ సీఫర్ట్(వికెట్ కీపర్), అజింక్యా రహానే(కెప్టెన్), రఘువంశీ, కామరూన్ గ్రీన్, రింకూ సింగ్, రమన్‌దీప్ సింగ్, వైభవ్ అరోరా, బ్లెస్సింగ్ ముజర్బానీ, వరుణ్ చక్రవర్తి, ఉమ్రాన్ మాలిక్.
**ఇంపాక్ట్ ప్లేయర్:** అంకుల్ రాయ్/ కార్తిక్ త్యాగీ/ రాహుల్ త్రిపాఠి




## రిటర్నుల్లో దుమ్మురేపిన ఎనిమిది ఫండ్స్

**ముంబై, మార్చి 28:** స్టాక్ మార్కెట్లు కుదలేలయి లక్షలకోట్లు ఇన్వెస్టర్లకు నష్టం కలిగిస్తున్న తరుణంలో మూచువల్‌ఫండ్స్ మంచి రిటర్నులు అందిస్తున్నాయి. ఏడాది వ్యవధిలో మొత్తం 553 ఈక్విటీ ఫండ్స్ ఉండగా 253 మ్యూచువల్ ఫండ్స్ లాభాల్ని అందించాయి. వీటిలో 8 ఫండ్స్ 50 శాతానికి మించి రాబడి అందించాయి. మొత్తం 553 ఫండ్స్‌లో చూస్తే 64 సెక్టోరియల్ అండ్ థిమాటిక్ ఫండ్స్ కాగా 52 ఇంటర్నేషనల్ ఫండ్స్ ఉన్నాయి. టాప్8 ఫండ్స్ ఇంటర్నేషనల్ ఫండ్స్‌గానే ఉన్నాయి. అసెట్ మేనేజ్మెంట్ కంపెనీలు ఎస్బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, టాటా వంటి మ్యూచువల్ ఫండ్స్ నుంచే ఒక్కటి కూడా టాప్‌లో లేదు.

నిప్పాన్ ఇండియా తైవాన్ ఈక్విటీ ఫండ్ అన్నింటికంటే ఎక్కువగా 158.46 శాతం రిటర్న్స్ ఏడాదిలోనే అందించింది. లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ఏడాదిలోనే రూ. 2.58 లక్షలు వచ్చాయని చెప్పొచ్చు. తర్వాతస్థానంలో డీఎస్పీ వరల్డ్ మైనింగ్ ఓవర్సీస్ ఈక్విటీ ఓమ్ని ఎఫ్ఓఎఫ్ స్కీమ్ ఉంది. ఇది ఏడాదిలో 83.26 శాతం రాబడి ఇచ్చింది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ స్ట్రాటజిక్ మెటల్ అండ్ ఎనర్జీ ఈక్విటీ ఎఫ్ఓఎఫ్ స్కీమ్ 69.93 శాతం రాబడి అందించింది. డీఎస్పీ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ ఓవర్సీస్ ఈక్విటీ ఓమ్ని ఎఫ్ఓఎఫ్ 69.53 శాతం మేర రిటర్న్స్ అందించింది. మిరాయ్ అసెట్ గ్లోబల్ ఎలక్ట్రిక్ అండ్ అటానమస్ వెహికిల్స్ ఈక్విటీ పాసివ్ ఎఫ్ఓఎఫ్ స్కీమ్ 58.25 శాతం మేర రిటర్న్స్ అందించింది. హెచ్ఎస్‌బీసీ బ్రెజిల్ ఫండ్ ఈ కాల వ్యవధిలో అంటే సంవత్సర కాలంలో 56.23 శాతం రిటర్న్స్ అందించింది.

ఎడెల్‌వీస్ ఎమర్జింగ్ మార్కెట్స్ ఆపర్చునిటీస్ ఈక్విటీ ఆఫ్‌షోర్ ఫండ్ 55.28 శాతం మేర పుంజుకుంది. డీఎస్పీ యూఎస్ స్పెసిఫిక్ ఈక్విటీ ఓమ్ని ఎఫ్ఓఎఫ్ చూస్తే ఇది కూడా ఏడాది వ్యవధిలో 50.59 శాతం మేర రాబడి అందించింది. మిగిలిన 245 ఫండ్స్ కనీసం 0.01 శాతం నుంచి 45.63 శాతం పాజిటివ్ రిటర్న్స్ అందించాయి.



### రక్షణరంగానికి అదానీ

## తొలి బ్యాచ్ ఎల్ఎంజిల సరఫరా

**గ్వాలియర్, మార్చి 28:** భారత సైన్యాయనికి ఆయుధ సంపత్తిని మరింతగా సమకూర్చేవిధంగా ఆదాని డిఫెన్స్ ఏరోస్పేస్ సంస్థ తొలిబ్యాచ్ ప్రహార్ లైట్ మెషిన్ గన్‌లను సరఫరాచేసింది. ప్రహార్‌పేరిట ఉత్పత్తిచేసిన ఈ తేలికపాటి మెషిన్‌గన్‌లు పూర్తిగా మేకిన్‌ఇండియా కార్యాచరణలోనే తయారయ్యాయి. 7.62 ఎంఎం క్యాలిబర్ ఆయుధం ఆదాని డిఫెన్స్ ఉత్పత్తిచేసింది. గ్వాలియర్ శివార్లలో ఏర్పాటుచేసిన చిన్న ఆయుధాల కాంప్లెక్స్‌లో వీటిని తయారుచేసింది. రక్షణ శాఖ డిజి ఎ అంబరసు, ఆదాని డిఫెన్స్ సిఇఒ అశిష్ రాజ్‌వంశి ఇతర సీనియర్ అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. తర్వాత రక్షణరంగ డిజి ట్రక్కులకు జెండా ఊపి తొలి బ్యాచ్ తేలికపాటి మెషిన్‌గన్‌ల సరఫరాను రపారంభించారు. ఆరేళ్ల వ్యవదిలోనే తాము తొలివిడత బ్యాచ్‌ను సిద్ధంచేసామని సిఇఒ రాజ్‌వంశి చెప్పారు. బిల్లు వేసినప్పటినుంచి నేటివరకూ ఆరేళ్లు సమయం పట్టిందని, షెడ్యూలుకు 11 నెలలముందుగానే తాము డెలివరీ ఇచ్చామని గుర్తుచేసారు. వాస్తవానికి ఏడేళ్ల వ్యవధి ఉందని, అయినా తాము ముందే డెలివరీ ఇచ్చామన్నారు. వచ్చే మూడేళ్లలో ఆర్డర్ మొత్తం భర్తీచేస్తామని చెప్పారు. ఆదాని డిఫెన్స్‌కు మొత్తం 40 వేల తేలికపాటి మెషిన్‌గన్‌ల సరఫరాకు రక్షణశాఖ ఆర్డర్ ఇచ్చింది. షెడ్యూలుకు ముందే తమకు ఎల్ఎంజిలను సరఫరాచేయడంవల్ల తమకు సమయం ఎంతో ఆదాఅయిందని డిఫెన్స్ కొనుగోళ్ల విభాగం డిజి అంబరసు అన్నారు. రక్షణరంగ భాగస్వాములతో ప్రభుత్వం ఎప్పుడూ సమిష్టిగా కలిసి పనిచేస్తుందని భరోసా ఇచ్చారు.

## డిజిటల్ చెల్లింపులకు రెండంచెల ధ్రువీకరణ

**ముంబయి, మార్చి 28:** దేశంలో డిజిటల్ చెల్లింపులకు సంబంధించి వచ్చేనెల ఒకటో తేదీ నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. ఈ మార్పులతో ఆన్‌లైన్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారనున్నాయి. ముఖ్యంగా సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో ఈ కొత్త విధానాలను అమలు చేస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం, ఇకపై ప్రతి డిజిటల్ లావాదేవీకి రెండుదశల ప్రమాణీకరణ తప్పనిసరి కానుంది. ఇప్పటివరకు కేవలం ఒటిపి ఆధారంగా జరిగే లావాదేవీలు ఇకపై సరిపోవు. వినియోగదారులు కనీసం రెండు వేర్వేరు ధృవీకరణ వ్యవస్థలను ఉపయోగించాలి. నిబంధన గత ఏడాది సెప్టెంబర్ లోనే ప్రకటించినా, బ్యాంకులకు ఈ ఏడాది ఏప్రిల్ వరకూ గడువు ఇచ్చారు. ప్రస్తుతం క్రెడిట్ కార్డులపై ఇప్పటికే ఒటిపి అమల్లో ఉండగా, ఇకపై అన్ని రకాల డిజిటల్ లావాదేవీలకు ఇది వర్తించనుంది. ఆన్‌లైన్ చెల్లింపుల సమయంలో కూడా రెండుస్థాయిల ధృవీకరణ తప్పనిసరి అవుతుంది. ఫిషింగ్, సిమ్ స్వాపింగ్, ఒటిపి మోసాలు విపరీతంగా పెరిగాయి. మోసగాళ్లు వినియోగదారుల ఒటిపిలను సేకరించి బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు పెరిగాయి. ఈ నేపథ్యంలో టూఫ్యాక్టర్ ఆథెంటికేషన్ అమలు చేయడం ద్వారా అనధికార లావాదేవీలను గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అంతర్జాతీయ ఆన్‌లైన్ చెల్లింపులకు కూడా వర్తించనున్నాయి.ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం, అక్టోబర్ 1, 2026 నాటికి అంతర్జాతీయ కార్డ్‌నాట్ ప్రెజెంట్ లావాదేవీలకూ ఇవే భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని ఆర్బీఐ ఆదేశించింది.

## రిటైల్, ఇకామర్స్ రంగాలకు జీబ్రా విస్తరణ

**బెంగళూరు, మార్చి 28:** ఐటిరంగంలో వృద్ధిలోకి వస్తున్న జీబ్రా టెక్నాలజీస్ రెండు,మూడు శ్రేణి నగరాలకు విస్తరిస్తోంది.ఉత్పత్తిరంగం, క్విక్ కామర్స్, లాజిస్టిక్స్ రంగాలకు డిమాండ్ ఫెరగడంతో ఈ నగరాలకు కూడా విస్తరించాలని నిర్ణయించినట్లు కంట్రీహెడ్ సుబ్రహ్మణ్యం తిరుపతి వెల్లడించారు. కొత్తగా వస్తున్న పారిశ్రామిక, వినియోగరంగ హబ్స్‌లో కూడా ఆటోమేషన్, ఎఐ డేటా ఎనలిటిక్స్‌కు ప్రాధాన్యం పెరుగుతుండటంతో తమ సేవలను మరింత విస్తరించదలిచినట్లు ఆయన చెప్పారు. కర్ణాటకలోని హోసూరు, కృష్ణగిరి, తమిళనాడులోని సేలం, కోయంబత్తూరు, మహారాష్ట్రలోని పూణె, గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాల్లో తమ సేవలు అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపారు. ఈనగరాలన్నింటిలోనూ పారిశ్రామిక కార్యకలాపాలు బారీ ఎత్తున పెరిగాయని, ఐటి వినియోగం కూడా పెరుగుతున్నదన్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి వృద్ధితో పాటు ఆర్థికవృద్ధికూడా పెరుగుతుందని, మధ్య తరగతి బేస్ కూడా పెరుగుతుందని సుబ్రహ్మణ్యం తెలిపారు.వృద్ధికారమైన ఫ్యాక్టరీలు రిటైల్, ఈకామర్స్, రవాణ రంగాలకు కూడా ఇతోధిక మద్దతిస్తున్నందున ఈప్రాంతాల్లో ఉత్పత్తులపై వ్యయం కూడా పెరుగుతుందని అందువల్లనే రిటైల్, ఆన్‌లైన్ సరఫరా చెయిన్‌కూడా పెరుగుతున్నట్లు తెలిపారు. డార్క్ స్టోర్స్ ఏర్పాటువల్ల క్విక్ కామర్స్‌ను మరింత వేగంగా డెలివరీ అవుతుందని అన్నారు. ఈ రంగాలే జీబ్రా బిజినెస్‌కు కీలకంగా మారుతున్నట్లు తెలిపారు. అందువల్లనే రిటైలర్లు, లాజిస్టిక్‌సంస్థలతోకలిసి తమ సంస్థ మరింతగా పనిచేస్తున్నదని చెప్పారు.

## సిబిల్ తరహాలో ఇకపై గ్రామీణ క్రెడిట్‌స్కోర్

### బ్యాంకులకు కేంద్రం ఆదేశాలు



**న్యూఢిల్లీ, మార్చి 28:** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు గ్రామీణ క్రెడిట్‌స్కోర్ అనే కొత్త వ్యవస్థను అమలులోకి తీసుకురావాలని కేంద్రప్రభుత్వం బ్యాంకులకు ఆదేశాలు జారీచేసింది. పట్టణప్రాంతాల్లో వ్యక్తుల ఆర్థిక స్థితిగతులు అంచనా కోసం సిబిల్ ప్రామాణికంగా ఎలా ఉంటుందో, అదే తరహాలో గ్రామీణ ప్రజలు, రైతులు,స్వయంసహాయక సంఘాల రుణ అర్హతను గుర్తించేందుకు ఈప్రత్యేక గ్రామీణ క్రెడిట్ స్కోర్‌ను రూపొందించనున్నారు. గ్రామీణప్రాంతాల్లో ఎక్కువమందికి బ్యాంకింగ్ లావాదేవీ చరిత్ర ఉండదు. దీనితో వారికి రుణాలు పొందడం కూడా కష్టంగానే ఉంటుంది. ఈ సమస్య అధిగమించేందుకు వారి ఆర్థిక సామర్థ్యాన్ని అంచనావేసేందుకు ప్రభుత్వం బ్యాంక్ లావాదేవీలనే కాకుండా ఇతర అంశాలు కూడా పరిగణనలోనికి తీసుకోనున్నది.వినియోగ బిల్లులు, విద్యుత్ బిల్లుల చెల్లింపుల తీరు, వివిధ సంక్షేమ పథకాల లబ్ది, వాటి వినియోగం,కిసాన్‌క్రెడిట్‌కార్డు, ట్రాక్టర్‌రుణాలు, ప్రాధాన్యత రంగ రుణాల చెల్లింపులచరిత్ర వంటివి పరిగణనలోనికి తీసుకుంటారు.

2025-26 బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఈ విధానంతో గ్రామీణ రుణ మంజూరులో విప్లవాత్మకమార్పులు వస్తున్నాయి. తొలిసారి రుణం తీసుకుంటే వారికి లాంటిక్రెడిట్ హిస్టరీ లేనివారికి ఈస్కోరు ఆధారంగా బ్యాంకులు వేగంగా రుణాలిస్తాయి. ఈ క్రెడిట్‌స్కోరుమెరుగ్గా ఉన్న కస్టమర్లకు తక్కువ వడ్డీకే సూక్ష్మచిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు అందుతాయి.రుణాలు తీసుకునే కస్టమర్ల ఆర్థిక స్థితిగతులను కచ్చితంగా అంచనావేయడంవల్ల బ్యాంకులు రుణమోసాలను అరికట్టగలుగుతాయి. ట్రాన్స్ యూనియ్ సిబిల్ వంటి క్రెడిట్ సమాచార కంపెనీలు ఇప్పటికే ఈ డేటాను విశ్లేషిస్తున్నాయి. ఈ విధానం వల్లగ్రామీణప్రాంతాల్లో ఆర్థిక సౌలభ్యం పెరుగుతుంది. అట్టడుగు వర్గాలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువగా ఉంటాయి.

## సెక్యూరిటీల వేలంతో 8.2 లక్షల కోట్ల సమీకరణ



**న్యూఢిల్లీ, మార్చి 28:** కొత్త ఆర్థికసంవత్సరం తొలి ఆరునెలల్లో కేంద్ర ప్రభుత్వం మార్కెట్లనుంచి రూ.8.2 లక్షలకోట్లు సమీకరించాలని నిర్ణయించింది. కొత్త ఆర్థిక సంవత్సరం 2026-27లో మొత్తం స్థూలంగా మార్కెట్లనుంచి రూ.17.20 లక్షలకోట్లు సమీకరించాలనినిర్ణయించింది. ఆ తర్వాత ఈ మొత్తాన్ని రూ.16.09 లక్షలకోట్లకు సవరించింది. మొత్తం 16.09 లక్షలకోట్లల రూ.8.20 లక్షలకోట్లు అంటే 51శాతం తొలి ఆరు నెలల్లోనే సమీకరిస్తుంది. ఇందుకోసం నిర్దిష్టమైన తేదీల విలువలతో సెక్యూరిటీలు జారీచేస్తుంది. వీటిలోనే సావరిన్‌గ్రీన్‌బాండ్స్ కూడా రూ.15 వేలకు జారీచేస్తుందని ఆర్థికమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ సమీకరణాలు 26 వారాల్లో వేలం నిర్వహించడంద్వారా నిర్వహిస్తుంది. మూడు నుంచి 50 ఏళ్లవరకూ ఉన్న సెక్యూరిటీలుకూడా ఉన్నాయి.

అతిపెద్ద విడతగా పదేళ్ల బాండ్లు వస్తున్నాయి. మొత్తం నిధుల్లో పదేళ్ల బాండ్లు 29శాతంగా ఉన్నాయి. ఆ తర్వాత ఐదేళ్ల బాండ్లు 15.4శాతం, 15 ఏళ్ల బాండ్లు 14.5శాతంగా ఉన్నట్లు ఆర్థిక శాఖ వివరించింది. ఆర్థిక సమతుల్యతకోసం ప్రభుత్వం అనేక విధానాలను అవలంభిస్తుంది. బాండ్ల కాలపరిమితి సజావుగా కొనసాగించేందుకు వీలుగా సెక్యూరిటీలు బైబాక్ కూడా చేస్తుంది. గ్రీన్‌షూ ఆప్షన్‌కింద వేలం సమయాల్లో అదనంగా 2వేల కోట్లు సెక్యూరిటీలను ప్రభుత్వం వద్దనే ఉంచుకునే సదుపాయం కూడా ఉంది. తొలిత్రైమాసికంలో రూ.24 వేల కోట్లు సమీకరిస్తుంది. 91రోజులు, 182 రోజులు, 364 రోజుల వ్యవదిలో ఈ సెక్యూరిటీలు ఇష్యూచేస్తుంది. నగదు సౌలభ్యతను పెంచడంకోసం ఆర్‌బిఐ వేస్ అండ్‌మీన్స్ అడ్వాన్సులు పరిమితి మొదటి ఆరునెలలకుగాను రూ.2.5 లక్షలకోట్లుగా నిర్ణయించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.